
బీరప్ప గుడి నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్ లో నూతనంగా నిర్మిస్తున్న భీరప్ప స్వామి, కామరాతి దేవి, మహంకాళి దేవి గుడి నిర్మాణానికి కాంగ్రెస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ కోశికే అయిలయ్య, సంపూర్ణ దంపతులు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మేకం అంజయ్యకు మంగళవారం రూ.లక్ష 16వేలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మత సామరస్యంగా మెలగాలని కోరారు. ఆలయ నిర్మాణానికి నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవభరత్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, ప్రగతినగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఇందిరమ్మ కాలనీ అసోసియేషన్ సభ్యులు, తొర్రూర్ ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
బుధవారం 21 జూన్ 2023





గురుకులాల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం సంతోషకరం

- జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

గురుకులాల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. వికారాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల/ జూనియర్ కళాశాల (బాలికలు) కొత్తగడి విద్యార్థులు నీట్ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించినందుకు విద్యార్థులను, ప్రిన్సిపాల్ అపర్ణలను తన చాంబర్‌లో కలెక్టర్ మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు సురక్షితమైన వాతావరణంలో అన్ని వసతులు సౌకర్యాలతో కూడిన గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందిస్తోందని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు మంచిది ర్యాంకులు సాధించడం సంతోషకరమని అన్నారు. మునుముందు ఇంకా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ర్యాంకులు పొందిన విద్యార్థినులు :

ఆర్. మంజుల 383 ర్యాంక్, యన్. శివామత 406 ర్యాంక్, ఏ. నవనీత 412 ర్యాంక్, యం.సుమిత్ర 422 ర్యాంక్, ఏ.చందు 451 ర్యాంక్ సాధించారు.



ఎడ్లను అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-శంషాబాద్

ఎడ్లను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి, ఎడ్లు స్వాధీనం చేసుకున్న ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ.శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్‌తండా గ్రామానికి చెందిన కొర్ర సంతోష్, అతని స్నేహితుడు కలిసి ఉదయం 10:30 గంటలకు గ్రామము నుంచి బయలుదేరి పెద్ద షాపూర్‌లోని ఫికా టీ పాయింట్ వద్దకు వెళ్ళి హెచ్‌పీ పెట్రోల్ పంపు దగ్గర ఆగారు. సమయంలో ఒక బొలెరో వాహనం, డీసీఎం వ్యాన్‌లో ఎడ్లను తరలిస్తున్నట్టు గమనించారు వాహనాల దగ్గరికి వెళ్లి వివరాలు ఆరా తీశారు. అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బొలెరో వాహనంలో నాలుగు ఎడ్లు, డీసీఎం వ్యాన్‌లో 10 ఎడ్లను అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించారు. డీసీఎం డ్రైవర్ బాజీద్ ఖాన్, ఓనర్ హాజీ ఖురేషి, బొలెరో వాహనం డ్రైవర్ తిర్లపురం మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారితోపాటు డీసీఎం బొలెరో వాహనాలతో పాటు 14 ఎడ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాలను అడ్డుకున్న వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-శంషాబాద్

వాహనాలను అడ్డుకుని భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ. శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని గోల్కొండ ఖిల్లా కాజిగల్లికి చెందిన భాజీద్ ఖాన్ హాజి ఖురేషి అనే వ్యక్తి దగ్గర డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కోస్గి నుంచి ఎడ్లను తీసుకురావాలని ఆదేశించడంతోటి అక్కడి నుంచి తను డీసీఎం వ్యాన్ 10 ఎడ్లను తీసుకుని నార్సింగ్‌కి వెళ్తున్నాడు. ఈలోగా పెద్ద షాపూర్ హెచ్‌పీ పెట్రోల్ పంపు సమీపంలోకి రాగానే కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అడ్డుకున్నారు. దీంతోపాటు వాహనాలలో ఉన్న పశువులను పరిశీలించి ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారంటూ బెదిరించా రు. అంతటితో ఆగకుండా మరి కొంతమందిని పిలిపించి భయభ్రాంతులకు గురి చేశారు. ఇంతలో అక్కడికి వచ్చిన పోలీసులు.. ఇద్దరు డ్రైవర్లతో పాటు ఎడ్లను కూడా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డీసీఎం వాహనం బొలెరో వాహనం డ్రైవర్లను భయభ్రాంతులకు గురిచేసి అడ్డుకున్న పెద్దషాపూర్ తండాకు చెందిన కొర్ర సంతోష్, అల్లికోల్ తండాకు చెందిన మహేష్ లపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రయివేటు స్కూళ్లలో ఫీజు దోపిడీని అరికట్టాలి

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బైతి శ్రీధర్



నవతెలంగాణ - శంషాబాద్

రాష్ట్రంలో ప్రయివేటు స్కూళ్ళలో ఫీజు దోపిడీని వెంటనే అడ్డుకోవాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బైక్ శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం శంషాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రయివేటు స్కూల్లోనే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, షూ, టై, బ్యాచ్ అమ్ముతున్నారని అన్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలోనే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులను బలవంత పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అన్ని ప్రయివేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, ఇతర వస్తువులు అమ్ముతున్నా ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించని పాఠశాల లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి వేల కోట్ల నిధులు

- ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్
- పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవం
- రాగి జావా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-శంషాబాద్

తొమ్మిదేండ్ల కేసీఆర్ పరిపాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. దీంతో ప్రయివేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కారణంగా చేర్చుకునే పరిస్థితులు కూడా లేవన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గం స్థాయి విద్యా దినోత్సవం గ్రామ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్‌ముదిరాజ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై డిజిటల్ తరగతులు, రాగి జావా, పాఠ్య పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఈఓ డి.రామ్‌రెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రగతి వేదికను వివరించారు. 30 పాఠశాలలలో మొదటి విడత 'మన ఊరు-మనబడి' కార్యక్రమంలో మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. 17 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించినట్టు తెలిపారు. శంషాబాద్ 8, రాజేంద్ర నగర్ 6, గండిపేట 3 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. రాజేంద్రనగర్‌లో 3, శంషాబాద్‌లో 3, గండిపేటలో 3 ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ కార్నర్లను ఏర్పాటు చేశామన్నారు. 'మన ఊరు-మనబడి' పథకం కింద బెంచీలు, టాయిలెట్లు , అదనపు గదుల నిర్మాణం, మౌలిక వసతులు కల్పన జరిగిందని ప్రగతి నివేదిక వివరించారు. దీంతో పాటు మండలంలోని ప్రభుత్వం పాఠశాలలో విద్యా దినోత్సవం ఘనంగా జరుపుకొని ఉచిత పాఠ్యపుస్తకాలు, సమ దుస్తుల పంపిణీ, రాగిజావ డిజిటల్ తరగతుల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. అదనంగా 1000 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని సూచించారు.

విద్యను మించిన ఆయుధం లేదు : ఆర్డీవో చంద్రకళ

ఒక వ్యక్తికి 100 ఎకరాల భూమి ఉన్నా వేలకోట్ల ఆస్తులు ఉన్నా వాటికంటే చదువుకే విలువ ఎక్కువ ఉంటుందని రాజేంద్రనగర్ ఆర్డీఓ చంద్రకళ అన్నారు. విద్య వ్యక్తి స్వయం శక్తిని పెంచుతుందని తద్వారా తను ఏదైనా సాధించగల సామర్థ్యం, ఆత్మవిశ్వాసం, అవగాహ న, ఆలోచన శక్తి వస్తుందన్నారు. ప్రపంచంలో ఎదగాలంటే విషయ పరిజ్ఞానం పెంపొందాలంటే పిల్లలకు దినపత్రికలు, వివిధ రకాల మేగజైన్‌లు చదివే అలవాటు నేర్పాలన్నారు.

విద్యలో అద్భుత ప్రగతి : మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య

రాష్ట్రం ఏర్పాటుతో విద్యలో అద్భుత ప్రగతి సాధ్యమైందని మాజీ ఎంపీపీ, పెద్ద షాపూర్ ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూమ్ నిర్వహణకు రూ.70 లక్షలు మంజూరు చేసినందుకు గ్రామ సర్పంచ్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, జడ్పీటీసీ నీరటి తన్విరాజుముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శంషాబాద్ వైస్ ఎంపీపీ నీలం మోహన్ బాల కార్మిక వ్యవస్థ, విద్య ప్రాధాన్యతను గుర్తిస్తూ పాడిన పాట ఆకట్టుకున్నది. పాట పాడినందుకు పలువురు అభినం దిం చారు. ప్రవళిక అనే విద్యార్థి ఏకరూప నృత్యం చేసినందుకు ఎమ్మెల్యే అభినందించారు. ఆమెతో పాటు మైనార్టీ గురుకు ల పాఠశాల విద్యార్థులు పెద్ద షాపూర్ పాఠశాల విద్యార్థులు డ్యాన్స్ ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లమ్మ, ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు బొమ్మ దవణాకర్ గౌడ్, బుర్కుంట సతీష్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో వసంత లక్ష్మి, ఎంపీఓ ఉషాకిరణ్, డీఈఈ సంజీవరెడ్డి, హెచ్ఎం సుఖేందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు పి.బాల్‌రెడ్డి, పి.వెంకటరమణగౌడ్, సర్పంచులు కటికల రాజ్‌కుమార్, రేణుక రాజు, బీఆర్ఎస్ మండల ప్రధాన మంచర్ల మోహన్‌రావు, తాళ్ల శ్రీనివాస్, కె. నరసింహ పాల్గొన్నారు.





బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్, సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ఆలంపల్లి టౌన్‌లో సర్వే నంబర్ 211 లో గల 8 ఎకరాల రెండు గుంటలు, భూమిని కబ్జా చేసి సతీష్‌కుమార్, అనిల్‌రెడ్డి, భాస్కర్, వారి అనుచరులపై కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ కబ్జాదారులపై కేసులు పెట్టడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దళిత యువకునికి ఒకే రోగానికి రెండుసార్లు ఆపరేషన్ చేసి అధిక డబ్బులు దండుకున్న ఆదర్శ హాస్పిటల్ యాజమాన్యంపై కూడా కేసులు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్.మహిపాల్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా నాయకులు లాలయ్య, సుదర్శన్, బాధితులు బేగరి అమర్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష మందితో సభ పెడితేనే నిధులు మంజూరు చేస్తారా?

- రాజేంద్రనగర్ నియోజకవర్గానికి నిధులు తేవడంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ విఫలం
- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

లక్ష మందితో బహిరంగ సభ పెడితేనే సీఎం కేసీఆర్ ఆ నియోజకవర్గానికి నిధులు కేటాయిస్తారని మైలార్దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం కాటేదాన్‌లో విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం మహేశ్వర నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ రాజేంద్రన గర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నియోజకవర్గ నిధుల కోసం ఎప్పుడూ కొట్లాడుతూ ఉంటాడని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అయితే ఇప్పటివరకు నియోజకవర్గానికి ప్రకాష్‌గౌడ్ తీసుకువచ్చిన నిధులు ఎన్ని అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌ని నియోజకవర్గానికి నిధులు అడిగే ధైర్యం ఎమ్మెల్యేకు ఉందా అని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభి వృద్ధికి ఎమ్మెల్యే చేసిందేమీ లేదన్నారు. మహేశ్వరంకు వందల కోట్ల నిధులు ఇస్తుంటే అదే సభలో ఉన్న రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే నియోజకవర్గానికి నిధులు కేటాయించండి అని సీఎం కేసీఆర్‌ను ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. రాజేందర్‌నగర్‌లో సభ పెడితేనే సీఎం కేసీఆర్ నిధులు కేటాయిస్తారని అన్నారు. గతేడాది రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం కేసీఆర్ జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశారని ఆ నిధులు ఇప్పటివరకు విడుదల కాకపోవడం దురదృష్టకరం అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రకాశ్‌గౌడ్ ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమే

- బీఆర్ఎస్ కౌన్సిలర్లు



నవతెలంగాణ-తుర్కయాంజల్

అభివృద్ధిపై చర్చకు సిద్ధమేనని బీఆర్ఎస్ కౌన్సిలర్లు అన్నారు. తుర్కయాంజల్ మున్సిపాలిటీ అభివృద్ధి పై సోమవారం కాంగ్రెస్ కౌన్సిలర్లు సవాల్ విసిరిన సంఘటన విధితమే. దానికి మంగళవారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు అభివృద్ధిపై చర్చకు సిద్ధమేనని ప్రతి సవాల్ విసిరారు. సోమవారం వరకు గడువు ఎందుకని రేపే అంబేద్కర్ చౌరస్తా వద్ద చర్చకు రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు 17మందితోపాటు చైర్మన్ చర్చలకు రావాలని వారు స్పష్టంచేశారు.

సీఎం కేసీఆర్ మాటలు నీటిమూటలే..

- ప్రజలను మభ్యపెటేందుకే ప్రకటనలు
- జిల్లాకు వచ్చిన పరిశ్రమలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చినవే
- మహేశ్వరంలో అధికారం చేజారేలా ఉందన్న భయంతో ప్రకటనలు
- అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ కాదు కాంగ్రెస్సే..
- డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఇచ్చే హామీలన్నీ నీటి మూటలుగానే మిగిలాయని డీసీసీ అధ్యక్షులు చల్లా నరిసింహారెడ్డి అన్నారు. ఉప ఎన్నికల సమయంలో దుబ్బాక, హుజురాబాద్, మునుగోడులో ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదని.. ఇప్పుడు మహేశ్వరం ప్రజలను మభ్యపెట్టేందుకు సీఎం కేసీఆర్ మాయ మాటలు చెబుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని తుమ్మలూరులో హరితోత్సవ కార్యాక్రమానికి హాజరైన సీఎం కేసీఆర్ జిల్లాకు ప్రకటించిన హామీలపై డీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మంగళవారం స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరంలో బీఆర్ఎస్ ఓటమి చవిచూసే ప్రమాదం ఉందని గ్రహించిన సీఎం కేసీఆర్.. ఎన్నికలకు మూడు నెలల ముందు వచ్చి ప్రజలకు మాయమాటలు చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్ల కాలంలో రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని.. రియల్ ఎస్టేట్ రంగం నుంచి పెద్ద ఎత్తున ఆదాయం తీసుకుపోవడం తప్ప అని ఆరోపించారు.

ఫ్యాబ్ సిటీ, ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు వంటి ప్రాజెక్టులు గతంలో వైయస్ కాంగ్రెస్ పాలనలో తీసుకొచ్చినట్టు గుర్తు చేశారు. ఇప్పుడు ఫార్మాసిటీ లాంటివి తీసుకువచ్చి మీరఖాన్‌పేట్, అన్నోజిగూడ, సర్నారావ్‌పల్లి, బేగరి కంచ, ముచర్ల, ఆకులమైలారం ఈ ప్రాంతంలోని భూములను బఫర్‌జోన్‌లో పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కాలేజ్, కందుకూరు వరకు మెట్రోలైన్ ఇవన్నీ ఉత్త మాటలే అన్నారు. రాబోయే ఎన్నికలకు ప్రజలను మభ్య పెట్టేందుకే సీఎం కేసీఆర్ ఇలా మాట్లాడారన్నారు. బీఆర్ఎస్ ఎన్ని కుయుక్తులు పన్నినా రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సేనని ధీమా వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ - శంషాబాద్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. సీఐ శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కోహిర్ గ్రామం షేక్‌వాడకు చెందిన మహమ్మద్ ముస్తాక్ (29) కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతను ఈనెల 18న శంషాబాద్ మండల పరిధిలోని ఘాన్సిమియాగూడ గ్రామంలోని తన బావ మహమ్మద్ సత్తార్ ఇంటికి దావత్‌కు వచ్చాడు. ఉదయం పది గంటల 35 నిమిషాలకు ఘాన్సిమియా గూడ గ్రామం నుంచి నేషనల్ హైవేపై 44పై నడుచుకుంటూ గండిగూడ చౌరస్తాకు టీ తాగడానికి వెళ్లాడు. ఈ సమయం లో రోడ్డు దాటుతుండగా షాద్ నగర్ వైపు నుంచి శంషాబాద్ వైపు వస్తున్న లారీ డ్రైవర్ అజాగ్రత్తగా అతన్ని ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలైన అతను అక్క డికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీ సులు ఘటనా స్థలానికి వెళ్లి శవాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్
- ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవాలు నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్, అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరిలోనూ గౌరవప్రదమైన స్థానం ఉండేది ఉపాధ్యాయులకేనని, వివిధ రంగాల్లో ఉన్నత స్థానంలో ఉండే వారందరిని తయారు చేసింది ఉపాధ్యాయులేనని అన్నారు. ప్రాణం పోసే డాక్టర్‌ను భగవంతుడిగా భావిస్తారని అలాంటి వారిని తయారు చేసి తీర్చిదిద్దేది కూడా ఉపాధ్యాయులేనని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కష్టపడి విద్యాబోధన చేస్తే ఫలితాలు కచ్చితంగా వస్తాయని, ఆ దిశలో పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. జిల్లాలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల విద్యార్థులు నీట్ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్ ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చే విధంగా సవాల్‌గా స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. బీసీ కమిషన్ సభ్యులు శుభ్రత్ పటేల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులు కల్పిస్తుననట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గొప్ప వాళ్లంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని వచ్చిన వారేనని వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఉత్తమ సేవలందించిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు శాలువా మెమొంటోలతో సత్కరించారు. మన ఊరు-మనబడి కార్యక్రమం కింద పాఠశాలల అభివృద్ధి విరాళాలు అందజేసిన దాతలను సన్మానించారు. ఉదయం తెలంగాణ విద్యా దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తా నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను మామిడి తోరణాలు, పూలతో అందంగా అలంకరించారు. విద్యా సంస్థలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మన ఊరు-మనబడి కింద పనులు పూర్తి చేసుకున్న పాఠశాలలను, డిజిటల్ తరగతులను సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక మంలో ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కష్టపడి చదివితే విజయం వరిస్తుంది

- సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కొనింటి సురేష్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, చిన్నకోల్కుంద గ్రామ సర్పంచ్ కొనింటి సురేష్ ఆకాంక్షించారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నకోల్కుంద గ్రామ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారం దుస్తులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన జగుతుం దన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ నర్సింహులు, ఉపాధ్యాయురాలు సుమిత్ర, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడికి పంపించాలి

- కౌన్సిలర్ కరాడి శ్రీలత

నవతెలంగాణ-తుర్కయాంజల్

బాడీడు పిల్లలందరిని బడికి పంపించాలని కౌన్సిలర్ కరాడి శ్రీలత సూచించారు. మంగళవారం తుర్కయాంజల్ మున్సిపాలిటీ ఉమారంగాగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సావాలలో భాగంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో స్వరాష్ట్రం సాధించుకున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కర్రె శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, సానం మంగమ్మ, విద్యార్థులు, గ్రామస్తులు సాయి, బాలరాజ్, పుట్టల దీక్షిత్, చింతల పృధ్వీతేజ, గొట్టే యోజిత్, గొట్టే యువాచ్, తదితరులు పాల్గొన్నారు.



ధరూర్‌లో విద్యా దినోత్సవం




● జడ్పీటీసీ సుజాత వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-ధారూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ కొస్న సుజాత వేణుగోపాల్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమౌళి, పాఠశాల ఉపాధ్యాయులు, పార్టీ అధ్యక్షులు యాత్రగౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నారంలో హరితహారం ప్రారంభం



నవతెలంగాణ-కొడంగల్

తెలంగాణకు హరితహారం 9వ విడత కార్యక్రమాన్ని తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా కొడంగల్ మండలం అన్నారం గ్రామంలో సర్పంచ్ అనిత పంచాయతీ కార్యదర్శి కృష్ణవాణితో కలిసి హరితహారం కార్యక్రమాన్ని మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారంతోనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు అరుణమ్మ, సంతోష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావ, పాఠ్యపుస్తకాలు అందజేత




నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలంలోని పర్వత్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాగి జావను ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి విద్యార్థులకు ప్రారంభించారు. మధ్యాహ్న భోజనం, 100 విద్యార్థులకు యూనిఫామ్స్, టెక్స్ట్‌బుక్స్, నోట్ బుక్స్, పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, పెర్మ బేగం,ఉపసర్పంచ్ బ్రహ్మానందరెడ్డి రెడ్డి, మండలం అధ్యక్షులు నర్సిరెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు పాండురంగ రెడ్డి, సీనియర్ లీడర్ గోపాల్ రెడ్డి, మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి, రాఘవ రెడ్డి, ఎంపీడీఓ రమేష్, నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

'నర్సయ్యగూడ, రావులపల్లికి బీటీరోడ్డు వేయాలి'

నవతెలంగాణ-పరిగి



నరసయ్యగూడ, రావులపల్లి గ్రామాలకు బీటీ రోడ్డు వేయాలని యువజన కాంగ్రెస్ మండలం అధ్యక్షులు నాగవర్ధన్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ఏడాది మండల పరిధిలోని నర్సయ్యగూడ, రావులపల్లికి 'వచ్చే సంవత్సరం కల్లా బీటీ రోడ్డు వేయిస్తానని, లేకపోతే గ్రామానికి రాను' అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. పరిగి ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. నర్సయ్యగూడా, రావులపల్లి గ్రామాలు గ్రామపంచాయతీలుగా ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభు త్వం రెండుసార్లు అధికారంలో ఉండి ఈ గ్రామాలకు ఒక బీటి రోడ్డు వేయక పోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు పూర్తి చేయాలని, విషయం పైన ఎమ్మెల్యే స్పందించాలనలి లేనియెడల ప్రజలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

దూరవిద్య తరగతులు ప్రారంభం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో ప్రథం సమస్త ఆధ్వర్యంలో సెకండ్ ఛాన్స్ ప్రోగ్రాం ప్రారంభించారు. మధ్యలో చదువు మానివేసి చదవడానికి ఎలాంటి అవకాశమూ లేని 16- 35 ఏండ్లున్న ఆడపిల్లలకు ప్రథం సమస్త మల్లేపల్లి గ్రామంలో అవకాశాన్ని కల్పిస్తూ వారికి మెరుగైనటువంటి విద్యను అందించి ఉత్తీర్ణతులుగా మార్చి ఉపాధి అవకాశాలు కల్పించడం కోసమై ఈ కోర్సును ప్రారంభించారు. దాదాపు 23 మంది ఆడపిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించనున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజిలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, ప్రథం సమస్త తెలంగాణ ప్రోగ్రాం హెడ్ సుధాకర్, ఎస్సిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేందర్, డిఆర్‌ఎల్ వెంకటయ్య, మండల కోఆర్డినేటర్ పి. మురళీకృష్ణ, ఎస్సిపిటీం అంజిలయ్య, హరికృష్ణ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

'మన ఊరు-మన బడి' కార్యక్రమం



నవతెలంగాణ-కోట్‌పల్లి

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో 'మన-ఊరు మనబడి' కార్యక్రమం నిర్వహించారు. బార్వాద్, కొత్తపల్లి, కరీంపూర్, ఎన్నారం, నాసన్‌పల్లి, ఒగ్లపూర్, గ్రామంలో 'మనఊరు-మనబడి' ప్రొఫెసర్ జయశంకర్‌సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయులు గ్రామపెద్దలతో విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రాథమిక పాఠశాలలో లైబ్రరీని ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ రాంచందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

'సాగర్, శ్రీరాంనాయక్ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం'



నవతెలంగాణ-కొడంగల్

మహబూబాబాద్‌లో లాఠీచార్జ్‌కీ గురైన పేదలను భూపోరాట కేంద్రంలో పరామర్శించేందుకు వెళ్లినవారిపై దౌర్జన్యం చేసి అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుస చంద్రయ్య తీవ్రంగా ఖండించారు. బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్లలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ ఘటనలకు నిరసనగా జూన్ 19, 20 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. పోలీసులు యాత్ర బస్సు డ్రైవర్ రవిపై చేయి చేసుకోవడాన్ని, బలవంతంగా బస్సును పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లడాన్ని, అడ్డుకునేందుకు ప్రయత్నించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్‌లను అరెస్టు చేయడాన్ని ఈ ఘటనలను చిత్రీకరించేందుకు ప్రయత్నించిన కెమెరా మెన్లపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరుతున్నామన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.



దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు మండలం సంగం కాలన్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం విద్యార్థులకు నృత్య కళ ప్రదర్శన, క్విజ్, రంగోలి, పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. **నవతెలంగాణ-తాండూరు రూరల్**

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

● ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



నవతెలంగాణ-పరిగి

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మిట్ట కోడూరు, కాడ్లాపూర్ గ్రామంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 'మన ఊరు-మనబడి' కార్యక్రమంలో మిట్ట కోడూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను. కాడ్లాపూర్ గ్రామంలో ఆధునీకరించిన ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'మన ఊరు మనబడి' కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించామన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు,నోట్ బుక్స్ పంపిణీ చేయడమే కాకుండా ఉదయం పూట రాగి జావా, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలు తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్‌రెడ్డి, ఎంపీపీ అరవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మిట్ట కోడూరు సర్పంచ్ పటేల్ జయలక్ష్మి జగదీష్, కాడ్లాపూర్ సర్పంచ్ జంగయ్య, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మహేందర్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ, పాఠశాల మరమ్మతు పనులు ప్రారంభం




● పాల్గొన్న ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు



తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలంలోని పర్వత్‌పల్లి గ్రామంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని విద్యాదినోత్సవంలో జెండా ఆవిష్కరించారు. 'మన ఊరు-మన బడి' పథకం కింద రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి చేసిన గ్రంథాలయం, పాఠశాల మరమ్మతుల అభివృద్ధి పనుల ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యతోనే వికాసం అని రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గురుకులాలను పెట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు 'మన ఊరు-మన బడి' కార్యక్రమం ద్వారా వాటి రూపురేఖలనే మార్చేస్తున్నదన్నారు. నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లీష్ మీడియం బోధన, సన్న బియ్యంతో మధ్యా హ్న భోజనం, పౌష్టికహారం, వంటి సమగ్రవంతమైనా విద్యాభివృద్ధి పథకాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నందున విద్యార్థుల నమోదు పెరగిందన్నారు. దేశం లోనే అత్యధి క గురుకుల విద్యాలయాలున్న ఉన్న ఏకైక రా ష్ట్రం తెలంగాణ అని తెలిపారు. 1,002 గురుకుల పాఠశాలల్లో 5,99,537 మంది విద్యా ర్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన అందింస్తుందన్నారు. గురుకులాల్లో చదివే ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి రూ.1 లక్ష 25 వేలను రాష్ట్ర ప్రభుత్వం వె చ్చిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, పెర్మ బేగం, ఉపసర్పంచ్ బ్రహ్మానందరెడ్డిరెడ్డి, పార్టీ మండలా ధ్యక్షులు నర్సిరెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు పాండు రంగ రెడ్డి, సీనియర్ లీడర్ గోపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాఘవ రెడ్డి, ఎంపీడీఓ రమేష్, నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులున్నారు.

విద్యార్థులకు బ్యాగు, నోట్ బుక్కులు పంపిణీ




నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని కోట్‌మర్పల్లి గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామానికి చెందిన అనిల్ కుమార్ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 160 మంది విద్యార్థులకు ఉచితంగా పాఠశాల బ్యాగులు, సంవత్సరానికి సరిపడా నోట్ బుక్కులు,పెన్నులు ఎంపీడీవో రాజ మల్లయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీడీవోలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి బ్యాగు నోట్ బుక్కులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేసిన దాత అనిల్ కుమార్ దంపతులకు శాలువా పూలమాలతో వారు సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేష్‌కుమార్, ఏపీవో అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు అశోక్, సంధ్య, కార్యదర్శి స్వప్న, నీరజ, రాచన్న వార్డుమెంబర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు వివోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు, యువకులు, నాయకులు తహసీన్, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కొనసాగుతున్న ఇంటింటీ ఓటరు సర్వే



● బోగస్ ఓట్ల ఏరివేతకు చర్యలు
● ఓటరు జాబితాకు కసరత్తు
● కొత్త ఓటరు నమోదుకు షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-కొడంగల్

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొడంగల్ మండలంలో ముమ్మరంగా ఓటరు సర్వే పనులకు మండల తహసీల్దార్ బుచ్చయ్య ఆదేశాలతో బీఎల్వోలు సర్వే కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఒకే ఫోటోతో రెండు ఓట్లుఉన్న వారి జాబితాను సిద్ధం చేసి పరిశీలిస్తుండగా మరోవైపు నూతన ఓటరు నమోదు, ఓటర్ కార్డులో మార్పులు చేర్పులు, జాబితాలో పేరు తొలగించుకునే అవకాశం కల్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు తుదిజాబితా తయారు చేసేందుకు పలు దఫాలుగా బిఎల్ వోలతో సర్వేలు చేయిస్తోంది. నూతనంగా ఇచ్చిన ఆదేశాలను అధికారులు వడబోత కార్యక్రమం ద్వారా పూర్తి చేసేందుకు సమయాత్తం అయ్యారు. మృతిచెందిన ఓటరును జాబితా నుంచి తొలగించడం, కొత్త ఓటరును చేర్చడం, అడ్రస్ మార్పు లాంటి ప్రక్రియలో భాగంగా కలెక్టర్ ఆదేశాలతో మండల తహసీల్దార్ బుచ్చయ్య, బీఎల్వోలకు, సిబ్బందికి ఎప్పటికప్పుడు పూర్తి సమాచారంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తున్నారు.

కొడంగల్ ఎన్నికల యంత్రాంగం పారదర్శక ఓటరు జాబితాకు కసరత్తు చేస్తోంది. కొత్త ఓటర్ల నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ప్రతి ఏడాది జనవరిలో జరిగే ఓటరు నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర ఎన్నికల దృష్ట్యా ముందుగా చేపడుతోంది. ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీ నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కొత్తగా ఓటుహక్కు కల్పించనున్నారు.

షెడ్యూల్ ఇలా..

ఈనెల 23 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాను పరిశీలిస్తున్నారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికీ తిరిగి చనిపోయిన, వలస వెళ్లిన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారు. జూన్ 24 నుంచి జూలై 27 వరకు పోలింగ్ స్టేషన్లను క్రమబద్ధీకరిస్తారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,500 మంది ఓటర్లు మించకుండా పోలింగ్ స్టేషన్ పరిధి నిర్ణయిస్తారు. జూలై 25 నుంచి 31 వరకు ఓటరు జాబితాకు సంబంధించిన సప్లిమెంట్స్ ప్రక్రియ చేపట్టనున్నారు. పురుషులు, మహిళలు, జనాభా తదితర వివరాలన్నింటినీ క్రోడీకరిస్తారు.

బోగస్ ఓట్ల ఏరివేత

బోగస్ ఓట్లను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు, ఓటరు జాబితా రూపకల్పనతో బూత్ లెవల్ అధికారుల(బీఎల్ఓ) పాత్ర కీలకం. బీఎల్ఓలుగా పంచాయతీ కార్యదర్శులను, అంగన్ వాడీ కార్యకర్తలను నియమించారు. ప్రస్తుతం బోగస్ ఓట్ల ఏరివేత కోసం అంగన్‌వాడీలు, పంచాయతీ కార్యదర్శులు సర్వే పనుల్లో నిమగ్నమయ్యారు.

సర్వే పనులు సాగుతున్నాయి

మండలంలో ఓటరు సర్వే కార్యక్రమం కొనసాగుతోంది. మండలంలో బూత్ లెవల్ అధికారులచే సర్వే చేయిస్తున్నాం. ఈనెల 23 వరకు సర్వే పనులు పూర్తి చేయడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. వెంటనే పోలింగ్ బూత్‌ల క్రమబద్ధీకరణ చేపడతాం.



తహసీల్దార్ బుచ్చయ్య,మండల

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



నవతెలంగాణ-బంట్వారం

గొర్రెల పంపిణీతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మండల పరిధిలోని బొపునారం గ్రామానికి చెందిన 12 మంది గొల్ల, కురుమ సోదరులకు 15.75 లక్షల సబ్సిడీతో 252 గొర్రెలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామాల్లో పశుసంపద నిండుగా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందనే ఉద్దేశంతో గొల్ల, కురుమ సోదరులకు తెలంగాణ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించిందన్నారు. సంక్షేమ పథకాలను లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సంతోష, ఎంపీపీ ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ రాంచంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, మండల అధ్యక్షులు రాములు యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షులు నర్సింలు, నాయకులు అలంపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ప్రభు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణ యుగం




● జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, ఎంపీటీసీ స్వప్న

నవతెలంగాణ-పెద్దేముల్

సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణ యుగంలా కనిపిస్తుందని జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు,పెద్దేముల్ మండల్ బీఆర్ఎస్ అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ కొనియాడారు. మంగళవారం మండల పరిధిలోని జనగాం గ్రామంలో పెద్దేముల్ పశువైద్య డాక్టర్ వెంకట్ రాజు నేతృత్వంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, ఎంపీటీసీ స్వప్న, తాండూర్ నియోజకవర్గ అధ్యక్షులు నాగారం జగదీష్, ఉపాధ్యక్షులు పూజారి పాండు గొర్రెల అభివృద్ధి పథకంలో భాగంగా రెండో విడత సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల కుల అభివృద్ధికి ఎనలేని ప్రోత్సహం అందిస్తుందన్నారు. గొల్ల కురుమ సంఘాల ఎదుగుదలకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమ సంఘాలకు ఒక్క యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టేలు సబ్సిడీపై లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వివరించారు. గొర్రెల అభివృద్ధి పథకంలో భాగంగా రెండో విడతలో 12 మంది లబ్దిదారులకు గాను, 240గొర్రెలు, 12 పొట్టేలు పంపిణీ చేస్తున్నట్లు పశు వైద్య డాక్టర్ వెంకట్ రాజు వెల్లడించారు. మండలంలో దశలవారీగా ఇంకా 407 మంది కురుమ సంఘం లబ్దిదారులకు త్వరలో గొర్రెలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిలు రంగయ్య, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, ముకుంద్ రెడ్డి, డివై ప్రసాద్, బంగ్లా రఘు, కురుమ సంఘం లబ్దిదారులు అనిల్, గోపాల్, లక్ష్మప్ప, శ్రీనివాస్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఎస్ఎంసీ చైర్మన్‌గా అగ్గనూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల చైర్మన్ ఎన్నిక





● సన్మానించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-యాలాల

జిల్లా ఉత్తమ ఎస్ఎంసి ఛైర్మన్‌గా మండలంలోని అగ్గనూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఛైర్మన్ యు వెంకటయ్యను తెలంగాణ ప్రభుత్వం ఎన్నిక చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా శాలువా పూలదండతో సన్మానం పొందారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనంద్, జిల్లా విద్యాధికారి రేణుక దేవి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి ఛైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ.. అగ్గనూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అభివృద్ధి పనులతో పాటు, తమ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఎస్ఎంసి ఛైర్మన్ ఎన్నుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సలహాలు, సూచనలతో, తన శాయశక్తుల సేవలు కొనసాగిస్తానని తెలిపారు. అనంతరం సర్పంచ్ పెనమోని భీమప్ప, ఉపాధ్యాయ బందం, యు. వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అగ్గనూరు పాఠశాల ఆవరణలో ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ భీమప్ప చేతుల మీదుగా, ఉపాధ్యాయ బృందంతో కలిసి డిజిటల్ టీవీ తరగతులను ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా విద్యార్థులు, వేషధారణ నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయబృందం, పాల్గొన్నారు.

'విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి'




నవతెలంగాణ-పరిగి

విద్య అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రైతుబంధు అధ్యక్ష రాజేందర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 'మన ఊరు-మనబడి' కార్యక్రమంలో భాగంగా ప్రహరీకీ శంకుస్థాపన చేశారు. కేజీబీవీలో చదువుకుని ఎంబీబీఎస్‌లో సీట్ సంపాదించిన సుల్తాన్‌పూర్ మాజీ సర్పంచ్ కుమార్తె సుజాతను ఘనంగా సన్మానించారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అధికారులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ మేడిద పద్మ, రైతుబంధు అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు ప్రతిరోజూ ఒక పండుగల కొనసాగుతున్నాయన్నారు. విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారన్నారు. రాష్ట్రం ఏర్పాటు చేసిన తర్వాత వందల్లో గురుకులాలను ఏర్పాటు చేసిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. నేడు ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయన్నారు. 'మన ఊరు-మనబడి' కార్యక్రమంలో భాగంగా రూ.3 లక్షలతో ఎల్ఈడిలను ఏర్పాటు చేసి డిజిటల్ విద్యను తరగతులను ఏర్పాటు చేశామన్నారు. పరిగి మండలానికి 4 పల్లె దవఖానాలు వస్తే అందులో ఒకటి నస్కల్‌లో ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంపూర్ణ వెంకటేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ మాణిక్యం, విద్య కమిటీ చైర్మన్ మల్లేషం, గ్రామపంచాయతీ కార్యదర్శి ఫారుక్, మల్లేశం, సుల్తాన్పూర్ మాజీ సర్పంచ్ తౌర్యనాయక్, కేజీబీవీ ఎస్ ఓ,జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు బాల్రాజ్, ఉపసర్పంచ్ నాగేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటయ్య గ్రామస్తులు, విద్యార్థులు తదితరులున్నారు.

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేసవి తరగతులు నిర్వహించిన గౌర్వార్ ప్రియాంకను సర్పంచ్ కె. రాజిరెడ్డి,ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బంగ్లా అనిత, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయులు నర్సింలు, స్వాతి, గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, వార్డు మెంబర్ నిరోషా, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ



రూ.లక్ష సాయం అందేనా?

షాబాద్‌లో జాతీయ రహదారిపై లబ్దిదారుల ఆందోళన




నవతెలంగాణ-షాబాద్

తెలంగాణ ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయంపై బీసీ కులవృత్తులు, చేతివృత్తుల వారిలో ఆందోళన నెలకొంది. గడువులోగా దరఖాస్తు చేసుకోవడానికి ధ్రువపత్రాల కోసం షాబాద్‌లో నానా తంటాలు పడుతున్నారు. ఎలాగైనా ఈ పథకం ద్వారా లబ్ది పొందాలని ఆయా కులాలకు చెందిన వారు షాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోగా, అక్కడ సర్వర్ రాకపోవడంతో మంగళవారం జాతీయ రహదారిపైకి వచ్చి రాస్తారోకో చేశారు. వెంటనే ఇన్‌స్పెక్టర్ గురువయ్యగౌడ్, ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని, లబ్దిదారులకు నచ్చజెప్పి విరమింపజేశారు.

యోగతో సంపూర్ణ ఆరోగ్యం

- మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ సలాం



నవతెలంగాణ-మంచాల

యోగతోనే సంపూర్ణ ఆరోగ్యమని మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ సలాం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ పని ఒత్తిడి, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ప్రతి రోజూ యోగ ఆసనాలు క్రమం తప్పకుండా చేస్తే, మానసిక ప్రశాంతత తోపాటు, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు.



విద్యాదశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే గాంధీ

నవతెలంగాణ-మియాపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, విద్యా దినోత్సవ సంబురాలను గచ్చిబౌలి డివిజన్‌లోని దర్గా గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ విద్యా దినోత్సవ సంబురాల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిందన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనా ర్టీ వర్గాలకు గురుకుల పాఠశాలను తీసుకురావడం ద్వారా ఎంతోమంది పేద బిడ్డలు చదువుకుంటున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థి, విద్యార్థినులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. విద్యార్థి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీషు డిక్షనరీలు, యూనిఫాములు, స్పోర్ట్స్ డ్రెస్సులను కార్పొరేటర్లు, అధికారులతో కలసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, మాజీ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ వెంకన్న , అధికారులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన సర్పంచును పదవి నుంచి తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-రంగారెడ్డిడెస్క్

కులం పేరుతో దూషించిన పోరండ్ల గ్రామ సర్పంచ్ మచ్చ శకుంతల రెడ్డిని సర్పంచ్ పదవి నుంచి తొలంగించాలని కోరుతూ గ్రామ ఉపసర్పంచ్ మల్లేశ్, గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం అసిస్టెంట్ కలెక్టర్ తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉపసర్పంచ్ మల్లేశ్ మాట్లాడుతూ పోరండ్ల గ్రామంలోని దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్‌నైన తనను హనుమాన్ ఆలయంలోకి వెళుతుండగా, అక్కడే ఉన్న సర్పంచ్ మచ్చ శకుంతల రెడ్డి గుడి నుంచి బయటకు వెళ్లాలని ఆదేశించినట్టు చెప్పారు. తాను ఎందుకు వెళ్లాలని అడుగుతే సర్పంచ్ భర్త మచ్చ మహేందర్‌రెడ్డి 'తమకు సెంటిమెంటు ఉందనీ, మాదిగోళ్లు గుడిలోకి వస్తే నేను రానని ఆ మాదిగోళ్లను బయటకు పంపాలని' అన్నారని తెలిపారు. సర్పంచ్ భర్తపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.అంతేకాకుండా కొంత మందికి మద్యం తాగించి తనపై గొడువలకు ఉసిగొల్పుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. తన పరువుకు భంగం కలిగించిన సర్పంచ్ మచ్చ శకుంతలమహేందర్ రెడ్డిని అరెస్టు చేసేదాక పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల రవికుమార్, ఉపసర్పంచ్ మల్లేశ్, జగన్, కార్తీక్, రమేశ్, అశోక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

హరితోత్సవం వేడుకలో కార్పొరేటర్



నవతెలంగాణ-చందానగర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా మంగళవారం చందానగర్ డివిజన్ పరిధిలోని సిటిజన్ కాలనీలో నిర్వహించిన హరితోత్సవ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొని, కాలనీ వాసులతో కలిసి పార్కులో మొక్కలు నాటారు. కాలనీలోని పార్కు సుందరీకరించేందుకు పనులు పూర్తి చేసినట్టు కార్పొరేటర్ చెప్పారు. అంతేకాకుండా ఆ పార్కుకు 'తెలంగాణ దశాబ్ది పార్క్'గా నామకరణం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, మహిళా అధ్యక్షులు జీహెచ్‌ఎంసీ అధికారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే వికాసం, ఆత్మవిశ్వాసం

జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఎంపీపీ ప్రశాంతిమహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

విద్యతోనే వికాసం, ఆత్మవిశ్వాసం లభిస్తుందని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవ సందర్భంగా కక్కులూర్, షాబాద్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ పేరు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు- మనబడి ఆశయం అందరికీ మెరుగైన విద్య అందించాలని సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు తెలిపారు. భావితరాలకు బంగారు బాటలేసే ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, రైతుసమన్వయ సమితి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జీవన్ రెడ్డి, సర్పంచ్ మమత, ఎంపీటీసీ కరుణాకర్, ఎంపీడీవో అనురాధ, ఏఈ శ్రీదివ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులున్నారు.



బీఆర్ఎస్‌తోనే పాఠశాలల అభివృద్ధి



- కుటుంబాలు బాగు పడాలంటే చదువే ముఖ్యం
- విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రుల చేతుల్లోనే
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- గ్రామాభివృద్ధికి రూ.25 లక్షలు మంజూరు
- నోముల పాఠశాలలో ఘనంగా విద్యా దినోత్సవం

నవతెలంగాణ-మంచాల

మన ఊరు-మన బడి కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చి, విద్యాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని నోముల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా విద్య దినోత్సవం జరిగింది. ఈ



సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ కుటుంబాలు బాగు పడాలంటే చదువు ముఖ్యమన్నారు. విద్యార్థుల భవిష్యత్ బాగుండాలంటే తల్లిదండ్రుల శ్రద్ధ వహించి వారు ఉన్నత చదువులు చదువుకునేలా తోడ్పాటునివ్వాలని కోరారు. గ్రామాభివృద్ధిలో భాగంగా సీసీరోడ్ల నిర్మాణానికి రూ.25లక్షల నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యా బోధన అందిస్తున్నట్టు వెల్లడించారు.అంతేకాకుండా మధ్యాహ్న భోజనం, దుస్తులు, పుస్తకాలు అందజేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులందరూ చదువుపై దృష్టి సారించి, తల్లిదండ్రులకు, పాఠశాలలకు, ఉపాధ్యాయులకు మంచి పేరుతేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో వెంకటాచారి, ఎంపీపీ జాటోత్ నర్మదాలచ్చిరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మెన్ బుస్సు పుల్లారెడ్డి, ఎంఈవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ అనిత, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో తేజ్‌సింగ్, డీఈ అబ్బాస్, స్థానిక సర్పంచ్ పల్లాటి బాల్‌రాజ్, ఏఈ సాయి నాథ్‌గౌడ్, ఎస్ఎంసీ చైర్మెన్ పల్లాటి జగన్, ప్రధానోపాధ్యాయులు సత్తారి రాజీరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దండేటికార్ రవి, సర్పంచ్‌లు అనిరెడ్డి జగన్‌రెడ్డి, బొడ్డు నాగరాజ్ గౌడ్,ఎంపీటీసీలు చీరాల రమేష్, ఏపీఎం శోభ, ఎస్ఎంసీ వైస్ చైర్మెన్ లిఖిత హనుమంతు, స్పెషల్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి దివ్య, రైతుబంధు నాయకులు జంగారెడ్డి, కందాల శ్రీశైలం, బొడకొండ ఉపసర్పంచ్ వనపర్తి బద్రీనాథ్ గుప్తా, మార్కెట్ కమిటీ డైరక్టర్ మహమ్మద్ జానీపాషా, వార్డు సభ్యులు, ఎస్ ఎంసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ కిట్లు పంపిణీ

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూర్

ప్రజలందరూ ప్రభుత్వ వైద్యశాలలను సద్వినియోగించుకోవాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూర్ మండలంలోని రాచులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఎం కేసీఆర్ కిట్లను ఆశా వర్కర్లకు నూతన దుస్తులు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుతం, వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపిట వేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంద జ్యోతిపాండు, వైస్ ఎంపీపీ



శమంతాప్రభాకర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాసచారీ, బీఆర్ఎస్ నాయకులు సామయ్య, దీక్షిత్ రెడ్డి, ప్రశాంత్ చారి, రమేష్ చారి వైద్య సిబ్బంది, ఆశా వర్కలు తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల బాధితులకు నష్ట పరిహారం అందించేందుకు కృషి

- ఎంపీపీ కొప్పు సుకన్య భాష
- సాఫీగా సర్వసభ్య సమావేశం
- వడగండ్ల పరిహారంపై బైఠాయించిన ఎంపీటీసీ కొర్ర జ్యోతి
- మిషన్ భగీరథ తాగునీరు సరిపడా అందించాలి : సర్పంచ్ పెద్దయ్య



నవతెలంగాణ-యాచారం

మంతన్‌గౌరెల్లి వడగండ్ల బాధితులందరికీ త్వరలోనే పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. మంగళవారం యాచారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగానే మంతన్ గౌరెల్లి ఎంపీటీసీ కొర్ర జ్యోతి వడగండ్ల పరిహారం లబ్దిదారులకు ఎప్పుడు అందిస్తారని అధికారులను ప్రశ్నించారు. పరిహారం ఎప్పుడు ఇస్తారో తెలుపాలని ఆమె కింద బైఠాయించారు. అనంతరం రైతులతో కలిసి ఎంపీపీకి వడగండ్ల నష్టపరిహారం వెంటనే అందించాలని వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఎంపీడీవో సూచరత నష్టపోయిన వడగండ్ల బాధితుల పేర్లను నమోదు చేసుకుని త్వరలోనే పరిహారం అందిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మల్కీజ్‌గూడ ఎంపీటీసీ దేరంగుల శారద గ్రామంలో నెలకొన్న కరెంటు సమస్యపై అధికారులను నిలదీశారు. గ్రామంలో సరిపడా విద్యుత్ స్తంభాలు లేవని ఈ విషయంపై కరెంటు అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం నానక్‌నగర్ సర్పంచ్ దంతుక పెద్దయ్య సర్వసభ సమావేశంలో జోక్యం చేసుకుని మాట్లాడుతూ మిషన్ భగీరథ కింద గ్రామానికి సరిపడా నీళ్ల రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం దగ్గర ఎత్తుగా ఉండడంతో నీటి సరఫరా జరగడం లేదని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను నిలదీశారు. ఈ విషయంపై ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆరోపించారు. తక్షణమే గ్రామానికి మిషన్ భగీరథ నేటిని సరిపడా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఎంపీపీ హామీనిచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఎంపీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఎంపీడీవో విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, ఎంపీఓ ఉమారాణి, సర్పంచులు కంబాళ్లపల్లి ఉదయశ్రీ, ఎండి హబీబుద్దిన్, లిక్కి సరిత, వన్నాడపు అరుణ, బిందె రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు వర్త్యవత్ రజిత, తాండ్ర లక్ష్మమ్మ, ఇస్రాత్ బేగం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది కాలంలో దశ తిరిగిన సర్కారు చదువు



- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

దశాబ్ది కాలంలో దశ తిరిగిన సర్కారు చదువులని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని వీరయ్య గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై, మాట్లాడుతూ.విద్యతోనే వికాసమని నమ్మిన సీఎం కేసిఆర్ అని అన్నారు. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనివిధంగా గురుకులాలు పెట్టి, మెరుగైన విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. విదేశీ విద్యకు 20 లక్షల రూపాయలు ఇస్తున్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ తెచ్చారని వివరించారు. మన ఊరు-మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు వన్నె తెచ్చారని అభినందించారు. అంత ర్జాతీయంగా తెలంగాణ బిడ్డలు ఎవరికీ తీసిపోవద్దని ఉద్దేశంతోనే ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టారని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలను చిరస్మరణీయం చేసేందుకు 10వేల గ్రంథాలయాలను, 1600 డిజిటల్ క్లాస్ రూమ్స్ ను ప్రారంభించనున్నారని వివరించారు. విద్యార్థుల్లోని ఆర్ట్ ప్రతిభను లోకానికి చాటేందుకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నారని తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో లక్షకు పైచిలుకు విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు తోట శేఖర్, సర్పం చులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలోనే మెరుగైన విద్య అందుతోందని అనిప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని 8వ పోలీస్ బెటాలియన్ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి రూ. 69 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు డీసీ వెంకన్న, మండల విద్యాధికారి వెంకటయ్య, కార్పొరేటర్ హమీద్ పటేల్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వ బెటాలియన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా అదనపు తరగతి గదులను ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. ఆ తరగతి గదుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మన ఊరు-మన బడి కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపో తున్నాయనీ, శిథిలావస్థలో పాఠశాలలు కూడా నేడు అధునాతన సకల హంగులతో, కొత్త సొగసును సంతరించుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ ఏఈ శ్యామ్, 8వ పోలీస్ బేటాలియన్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలరాజ్‌గౌడ్, ఉపాధ్యాయులు షఫీ, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కృష్ణ, బీఆర్ఎస్ కొండాపూర్ డివిజన్ సెక్రటరీ జె.బలరాం యాదవ్, వైస్ ప్రెసిడెంట్ రాజేష్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నం శశిధర్ రెడ్డి, రక్తపు జంగంగౌడ్, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మొండిగౌరెల్లి రెవెన్యూ పరిధిలో అక్రమ నిర్మాణం కూల్చివేత





- సర్వే నెంబరు 127లో ప్రభుత్వ ఎకరా భూమి కబ్జా
- నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం
- కూల్చివేసిన రెవెన్యూ అధికారులు
- అక్రమ దారులపై కఠిన చర్యలు : తహసీల్దార్ సుచరిత

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మొండిగౌరెల్లి రెవెన్యూకు సంబంధించిన సర్వేనెంబర్ 127లో అక్రమంగా వెలిసిన నిర్మాణాన్ని తహసీల్దార్ సుచరిత పోలీస్ సిబ్బందితో కలిసి మంగళవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మొండి గౌరెల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 127 లో 12 ఎకరాలకు పైగా అసైన్డ్ భూమి ఉందన్నారు. అయితే ఈ సర్వే నెంబర్లు కొంతమంది నిందితులు ఎక్కడ భూమిని అక్రమంగా చదును చేసుకుని నిర్మాణాలు చేపట్టారని చెప్పారు. వారి దగ్గర ఈ భూమికి సంబంధించి ఎటువంటి సర్టిఫికెట్లు లేకుండా నిర్మాణాలు చేసుకున్నారని తెలిపారు. ఈ విషయంపై కొంతమంది ఫిర్యాదారులు తనకు ఇచ్చిన సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బందితో సర్వే చేశామని వివరించారు. దీంతో సర్వేలో అక్రమ నిర్మాణం అని తేలడంతో పోలీస్ సిబ్బందితో కలిసి నిర్మాణాలను కూల్చేసామని తెలిపారు. ఈ భూమికి సంబంధించిన కబ్జాదారుల దగ్గర ఎటువంటి సర్టిఫికెట్లు లేవని స్పష్టం చేశారు. సర్వేనెంబర్ 127 లో పూర్తిస్థాయిలో రెవెన్యూ రికార్డు ప్రకారం సర్వే చేస్తామని స్పష్టం చేశారు. ఇందులో ఎవరైనా కబ్జాదారులు, దొంగతనంగా సృష్టించుకుని భూమి మీద కబ్జా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, సిఐ లింగయ్య, ఎస్సైలు ప్రసాద్, గోపాల్ నాయక్, ఆర్ ఐ వెన్నెల, సర్వేర్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే నెంబరు 127 లో మరి కొంతమంది కబ్జాదారులు ఉన్నట్టు సమాచారం:

మండల పరిధిలోని మొండి గౌరెల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 127 లో 12 ఎకరాలకు పైగా భూమి ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే కొంతమంది కబ్జాదారులు దొంగ సర్టిఫికెట్లు సృష్టించి మరికొంత భూమిని కాజేసినట్టు బయట వార్తలు వినిపిస్తున్నాయి. మండలంలో ఈ సర్వే నెంబర్ కు సంబంధించిన కొంతమంది కబ్జాదారుల గురించి చర్చ నడుస్తున్నట్టు పుకార్లు వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారుల అంచనా ప్రకారం సర్వే అనంతరం ఎంతమంది కబ్జాదారులు బయట పడతారు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

- కందుకూరు మండల కేంద్రం వరకూ మెట్రో రైలు : జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ, గ్రామాలకు నిధులు మంజూరు, కందుకూరు వరకూ మెట్రో రైలును తీసుకొస్తానని హామీనిచ్చిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిలకు కందుకూర్ మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతోనే కందుకూరు మండలం, మహేశ్వరం మండలాలను అభివృద్ధి చేస్తామని సీఎం కేసీఆర్ హామీనిచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల్ ఎంపీటీసీల ఫోరం ప్రెసిడెంట్ సురసాని రాజశేఖర్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాస్, కళమ్మ రాజు, కాకి ఇందిరమ్మదశరథ,మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి బర్కం వెంకటేష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాసోజు ప్రశాంత్‌చారి, యూత్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ముదిరాజ్, దేశం మోహన్ రెడ్డి, యూత్ నాయకులు రాకేష్ రెడ్డి, నరేష్, రాజశేఖర్ గుప్తా, నాగేష్, ఇలియాస్, శ్రీకాంత్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, సుధీర్ పాల్గొన్నారు.

ఎల్వర్తిలో ఘనంగా విద్యాదినోత్సవం





నవతెలంగాణ-శంకర్‌పల్లి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం చేవెళ్ల నియోజనకవర్గం శంకర్‌పల్లి మండలంలోని ఎల్వర్తి గ్రామంలో విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్టు గ్రామ సర్పంచ్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం గ్రామంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, పాఠశాలలో జాతీయ జెండావిష్కరించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా పాఠశాలలో జమ్మి చెట్టు, బోనాలు, పాలపిట్టల ప్రదర్శణ చూపురులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేశారు. పాఠశాలలో జరిగిన విజయోత్సవాల గురించి ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి పదేండ్లు పూర్తైన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నో విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నట్టు చెప్పారు. కార్పొరేట్ స్థాయి విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బోధిస్తున్నట్టు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు శాంతి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పాఠశాలలో విద్యార్థులతో తల్లిదండ్రులతో కలిసి విద్యా ఉత్సవాలు నిర్వహించుకున్నట్టు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ సర్పంచ్ సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చెన్నారెడ్డి ఉపాధ్యాయులు వై. పద్మ, అన్నపూర్ణ, పద్మజ, సరిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యునిఫామ్, పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పుస్తకాలను గ్రామ సర్పంచ్ చంద్రయ్య అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ , ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భగవాన్ రెడ్డి, స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య, సిఆర్పి మల్లేష్, జంగయ్య, కలే శ్రీనివాసులు, శ్రీశైలం, నరేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిక్నాంపూర్‌లో విద్యా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గండిపేట్



దశాబ్ది ఉత్సవాలను పురస్కరచుకొని మంగళవారం మణికొండ మున్సిపాలిటీలోని నిక్నాంపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే కేక్ కట్ చేయించి విద్యా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మారావు నవీన్ కుమార్, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి. మైనారిటీ మండల అధ్యక్షులు ఎండి బషీర్, నాయకులు కుంభగల రవికాంత్, జయరాజ్, బీఆర్ఎస్ నాయకులు స్థానికులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



ఎలిమినేడులో విద్యాదినోత్సవం

- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కృపేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రయివేటు పాఠశాలల్లో మోజులో పడి వేలాది రూపాయలు ఖర్చు చేసుకోకుండా నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతాపరెడ్డి, ఉప సర్పంచ్ మార్త, సంఘసేవకులు భిక్షపతి పాల్గొన్నారు.



మెదక్ పల్లిలో ఘనంగా విద్యా దినోత్సవం

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో నృత్యాలను ఆలకించారు. విద్యార్థులకు ఉప సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో రూ. 4 వేల విలువ గల టై, బెల్టు, పాఠశాల కమిటీ సభ్యులు దర్వుల శంకర్ ఆధ్వర్యంలో రూ. 3 వేలు విలువ గల వాటర్ బాటిల్, మార్చే మల్లయ్య ఆధ్వర్యంలో 10 వేల విలువ గల పాఠశాలకు బీరువా అందజేశారు. అనంతరం ప్రభుత్వం అందజేసిన ఉచిత పుస్తకాలు, దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్ రాజ్, విద్యా కమిటీ చైర్మన్ మార్చి పర్వతాలు, పాఠశాల కమిటీ సభ్యులు ధర్వుల శంకర్, రైతు కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్, వార్డు సభ్యులు యాదమ్మ, కిష్టమ్మ, వెంకటమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రయ్య మార్చి మల్లయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.



రైతు బీమా వరం

జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్

నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు బీమా పథకం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన రైతు కుటుంబాల పాలిట వరం లాంటిదని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామ పంచాయతీ పరిధిలోని బోయిన్ గుట్ట తాండాకు చెందిన గిరిజన మహిళా రైతు పాత్లావత్ కోంటి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. ఈ మేరకు రైతు బీమా ద్వారా మంజూరైన రూ.5లక్షలను మంగళవారం సర్పంచ్ భారతమ్మ నర్సింహ గౌడ్‌తో కలిసి జడ్పీటీసీ దశరథ్ నాయక్ మృతురాలు కోంటి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గాలం కష్టించి పనిచేసే రైతుల కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు బీమా పథకం దేశానికే ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినోద్, నాయకులు అంజి, కృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడితో మారిన సర్కారు బడులు

- పాఠశాల అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల ప్రొసిడింగ్స్ అందజేత
- జడ్పీటీసీ, జిల్లా విద్యా వైద్య స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ

నవతెలంగాణ-కొత్తూరు



మన ఊరు మన బడి కార్యక్రమంలో సర్కారు బడుల రూపురేఖలు మారాయని కొత్తూరు జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన విద్య దినోత్సవాల కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తగిన ప్రణాళికతో ముందుకు వెళ్తుందని తెలిపారు. అనంతరం కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి నిమిత్తం పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు జిల్లా పరిషత్ నిధులు రెండు లక్షల 44 వేల రూపాయల ప్రొసిడింగ్ అలాగే పాఠశాల మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా, బోరు మోటర్ ఏర్పాటుకు జడ్పీ నిధుల నుండి మరో రెండు లక్షలు 60 వేల రూపాయల ప్రొసిడింగ్‌లను జడ్పిటిసి పాఠశాల యాజమాన్యానికి అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్, చింతకింది చంద్రకళ రాజేందర్ గౌడ్, ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, నాయకులు బ్యాగరి యాదయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దసరాకు వస్తా..భవనం ప్రారంభిస్తా

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- అప్పటి వరకు పాఠశాల భవనం పూర్తి చేయాలి
- రూ.49లక్షలతో అదనపు తరగతి గదులు
- ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలకు మంచి భవిష్యత్
- చెర్లపటేల్‌గూడ, కప్పాడులో అభివృద్ధి పనులు ప్రారంభం
- ఘనంగా విద్యా దినోత్సవం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి





దసరాకు మళ్ళీ వస్తా, పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తానని అప్పటి వరకు భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్ రెడ్డి అధికారులు ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చర్లపటేల్‌గూడ, కప్పాడు గ్రామాల్లో పర్యటించారు. కప్పాడులో గ్రామపంచాయతీ భవనం, సీసీ రోడ్లు ప్రారంభించారు. చర్లపటేల్‌గూడలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ చర్లపటేల్‌గూడ నిర్మాణ పనులను దసరా నాటికి పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు ఆదేశించారు. మళ్ళీ వస్తా దసరా రోజు భవనాన్ని ప్రారంభిస్తారని గుర్తు చేశారు. ఈ లోగ పనులు పూర్తి చేసి అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రంగాల్లో పోటీ పడుతున్నాయని చెప్పారు. సకల వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మనఊరు..మనబడి కార్యక్రమాల ద్వారా పాఠశాలలు కొత్త రూపు దిద్దుకుంటున్నాయని చెప్పారు. చెర్లపటేల్‌గూడకు అదనంగా ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై సర్దుబాటు చేయాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ రెండు గ్రామాల్లో సుమారు రూ.80లక్షలలకుపైగా నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు నిర్మాణ పనులను ప్రారంభోత్సవాలు చేసుకున్నామని చెప్పారు. ఇదే తరుణంలో చర్లపటేల్‌గూడా, కప్పాడు గ్రామాల మీదుగా 16 కిలోమీటర్ల మేర రోడ్డు డబుల్ రోడ్డుగా మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈ తరుణంలో రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న ఇండ్ల ప్రహరీ గోడలను తొలగించాల్సి వస్తుందని అందుకు ప్రజలు సహకరించాలని సూచించారు. పంచాయతీ రాజ్ కింద ఉన్న ఈ రోడ్డును ఆర్అండ్‌బీకి బదిలీ చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. గ్రామపంచాయతీల రూప రేఖలు మారిపోయాయన్నారు. ఈ సందర్భంగా కప్పాడు సర్పంచ్ సామల హంసమ్మని కార్యాలయంలోని కుర్చీలో కూర్చోపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ పి.కృపేష్, జడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, సర్పంచులు కంబాలపల్లి గీతారాంరెడ్డి, సామల హంసమ్మ, ఎంపీటీసీలు అంజనేయులు, భరత్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటాచారి, ఉపసర్పంచ్‌లు నరేందర్, ఎండీ మునీర్, మండల స్థాయి అధికారులున్నారు.

విద్యా ప్రమాణాలను పెంచుతాం











- కోకాపేటలో విద్యా దినోత్సవ వేడుకలు
- అదనపు తరగతి గదుల ప్రారంభం
- నోటు పుస్తకాలు, దుస్తులు అందజేత
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

సీఎం కేసీఆర్ హయంలో పేద విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం గండిపేట్ మండల్ మున్సిపాలిటీలోని కోకాపేట్ గ్రామంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ఊరు మనబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ప్రయివేటు సంస్థ ఏర్పాటుచేసిన నూతన అదనపు భవనాలను ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో సకల సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కౌన్సిలర్ శివ రెడ్డి చొరవ ఎంతో ఉందన్నారు. వారి కృషితో ప్రయివేటు సంస్థల సహకారంతో అదనపు గదులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్న భోజనంతో పాటు నేటి నుంచి విద్యార్థులకు ఉదయం అల్పాహారం పేరుతో రాగిజావ అందజేస్తున్నట్టు తెలిపారు. ఇంగ్లీష్ బోధనతోపాటు డిజిటల్ క్లాసులను వారు ప్రారంభించారు. విద్యార్థులందరూ పుష్టిగా తిని మంచిగా చదువుకోవాలని సూచించారు. స్థానిక ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. 20 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా కేవలం 9 మంది ఉన్నట్టు వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఉపాధ్యాయుల సంఖ్య పెంచేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ సత్తిబాబు, డి ఈ నరసింహారాజ్, మేనేజర్, చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్ గంగిడి శివ రెడ్డి, మండల అధ్యక్షులు రామేశ్వరం నరసింహ, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, చంద్రశేఖర్ రెడ్డి, హరి శంకర్, రాము యాదవ్, మల్లేష్ యాదవ్, మండల విద్యాధికారి రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, కౌన్సిలర్లు పత్తి ప్రవీణ్ కుమార్, దుర్గేష్, పత్తి శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విశ్వనాథ్, సునీల్, మైపాల్, గణేష్, బీఆర్ఎస్ నాయకులు, ప్రెస్టేజ్ సంస్థ నిర్వాహకులు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- కొత్తూరులో ఘనంగా విద్యా దినోత్సవం

నవతెలంగాణ-కొత్తూరు





సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలకు చెందిన చిన్నారి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం కింద సర్కారు పాఠశాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. పాఠశాలలో నాణ్యమైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలను సాధిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు వారంలో మూడు రోజులు రాగిజావ, మరో మూడు రోజులు కోడిగుడ్డును ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఆయన విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, ఇన్‌చార్జి ఎంపీపీ శోభా లింగం నాయక్, జిల్లా వైద్య విద్య స్టాండింగ్ కమిటీ మెంబర్ జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ చింతకింది చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీనివాస్, మండల విద్యాధికారి కృష్ణారెడ్డి, నాయకులు ఏనుగు జనార్దన్ రెడ్డి, కమ్మరి జనార్దన్ చారి, బ్యాగరీ యాదయ్య, రవి నాయక్, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, నాయకులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులకు పెద్దన్నగా సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన చర్ల సునీత భర్త కీర్తిశేషులు మధుసూదన్ రెడ్డి తన పిల్లల చదువు కోసం స్థానిక ఎంపీటీసీ సభ్యుడు మల్లి కేడి అంబాజీ, గ్రామ ఉపసర్పంచ్ అజీజ్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ను మంగళవారం కలిశారు. స్పందించిన జడ్పీటీసీ పిల్లల చదువుల కోసం ఉప్పల చారిటిబుల్ ట్రస్టు ద్వారా రూ. 25 వేల చెక్కుల అందజేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, స్థానిక ఎంపీటీసీ అంబాజీ, వెల్జాల్ ఉపసర్పంచ్ అజీజ్ నాయకులు టి ఆంజనేయులు గౌడ్, చర్ల కృష్ణారెడ్డి, ఏన్నాం వెంకట్ రెడ్డి, తడిసిన ప్రదీప్ రెడ్డి, శృతిలయ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్, విజేస్ నాయక్, మాడుగుల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాల దందాపై ఎస్ఎఫ్ఐ ఆందోళన

- పుస్తకాల విక్రయ కేంద్రాలుగా ప్రయివేటు పాఠశాలలు
- మౌనం వీడని విద్యాశాఖ
- పుస్తకాల విక్రయాలను అడ్డుకుంటున్న విద్యార్థి సంఘాలు
- తిరిగి యాజమాన్యానికి అప్పగిస్తున్న పోలీసులు
- పక్కదారి పడుతున్న విద్యా హక్కు చట్టం
- అడ్డు అదుపు లేకుండా వేల రూపాయలు గుంజుతున్న పట్టించుకోని వైనం
- హెచ్ఆర్డీ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన
- నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాల దందాపై ఎస్ఎఫ్ఐ వరుస ఆందోళన నిర్వహిస్తుంది. ఆయా పాఠశాలల్లో విక్రయిస్తున్న పుస్తకాలను స్వాధీనం చేసుకొని రోడ్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ, రెవెన్యూ అధికారులకు, పోలీసులకు అప్పగిస్తున్నారు. కానీ అవ్వే పుస్తకాలు మళ్ళీ తిరిగి పాఠశాల యాజమాన్యానికే పోలీసుల అప్పగిస్తున్నారు. దాంతో పుస్తకాల విక్రయ కేంద్రాలుగా ప్రయివేటు పాఠశాలలు మారిపోయాయి. పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పుస్తకాల రూపంలో వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అయినా విద్యాశాఖ స్పందించడం లేదు. దాంతో విద్యాహక్కు చట్టానికి తోట్లు పడుతున్నాయి. రంగారెడ్డి జిల్లాలో విద్యాశాఖ నిర్లక్ష్యానికి పేదల జేబులకు తూట్లు పడుతన్నాయి.

గత రెండు రోజులుగా ఇబ్రహీంపట్నం డివిజన్‌లో ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. విక్రయిస్తున్న పుస్తకాలను స్వాధీనం చేసుకొని రోడ్లపై బైటాయించి రాస్తారోకో నిర్వహిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. పుస్తకాలను విక్రయిస్తున్న ప్రయివేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సోమవారం ఇబ్రహీంపట్నంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు విక్రయిస్తున్న వేలాది పుస్తకాలు స్వాధీనం చేసుకొని విద్యాశాఖ అధికారులకు అప్పజెప్పారు. మంగళవారం ఇబ్రహీంపట్నం సమీపంలోని హెచ్ఆర్డీ పాఠశాలలో విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. పెన్సిల్ మొదలుకొని నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలతో యుక్తంగా స్వాధీనం చేసుకొని కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. జిల్లా విద్యాధికారి స్పందించి పాఠశాల వద్దకు రావాలని నినదించారు. దాంతో ఒక్కసారిగా పోలీసులు ధర్నా వద్దకు చేరుకొని విద్యార్థి సంఘాల నాయకులతో చర్చలు జరిపారు. ముందు పుస్తకాల విక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్ట ప్రచారం పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించేందుకు వీలులేదని చెప్పారు. అప్పటివరకు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. దాంతో నాయకులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యార్థి సంఘాల నాయకులు స్వాధీనం చేసుకున్న పెన్సిల్ బాక్సులు, నోటుపుస్తకాలు, పాఠ్యపుస్తకాలను పాఠశాల యాజమాన్యానికి పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా పాధ్యక్షులు మస్కు చరణ్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా విద్యాధికారి నిర్లక్ష్యం కారణంగా విద్యాహక్కు చట్టానికి తూట్లు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకు పాఠ్యపుస్తకాల విక్రయాలు ఆపడం లేదని ప్రశ్నించారు. విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలను పట్టుకుని విద్యాశాఖ అధికారులకు అప్పగించిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా విద్యాధికారి ఏ ఒక్కరోజు కూడా ప్రయివేటు పాఠశాలలను ఎందుకు తనిఖీ చేయడం లేదని ప్రశ్నించారు. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వం చేతిల్లో లేదా అని ప్రశ్నించారు. అలాంటి అప్పుడు ప్రభుత్వం ఎందుకు గుర్తింపులిస్తుందని నిలదీశారు. ఒకటో తరగతి విద్యార్థులకు రూ.6000 నుంచి రూ.10వేల వరకు పుస్తకాల రూపంలో డబ్బులు వసూలు చేస్తూ విక్రయాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. ఓ రకంగా పాఠశాల ఫీజు కంటే పుస్తకాలకు చెల్లిస్తున్న ఫీజు అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలో పుస్తకాల ఇష్టానుసారంగా పుస్తకాలతో దందా చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రయివేటు పాఠశాలల పుస్తకాల దందాను ఆపాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అధిక ఫీజులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల తరంగ్, మద్దెల శ్రీకాంత్, నాయకులు లక్ష్మణ్, వర్షిత్, విక్రం, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

నవతెలంగాణ-ఆమనగల్

జిల్లా క్లాస్ మేట్ క్లబ్, ఆమనగల్ వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. మంగళవారం ఆమనగల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా క్లాస్ మేట్ క్లబ్ అధ్యక్షులు మండెం చంద్రశేఖర్, వాసవి ఎడ్యూకేషన్ ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ రాంమోహన్, డాక్టర్ బిక్కుమాండ్ల శ్రీనివాస్ తదితరులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి మెడల్స్‌లతో పాటు రూ.1,116 నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమనగల్ కడ్తాల్ మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పద్మ, సుశీల, ప్రేమ కుమారి, లక్ష్మీ, క్లాస్ మేట్ క్లబ్ కోఆర్డినేటర్ టీచర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-తలకొండపల్లి





ప్రభుత్వ ఉన్నత పాఠశాల తలకొండపల్లిలో గ్రామ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఎంపీడీఓ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ భగవాన్‌రెడ్డి నిర్వహించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భగవాన్ రెడ్డి, శ్యామ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ విద్యా విధానం.. దేశానికి ఒక రోల్ మోడల్

- మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు
- ఘనంగా తెలంగాణ దశాబ్ది విద్యాదినోత్సవాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

తెలంగాణ విద్యా విధానం దేశానికి ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్‌లోని శేరిగూడ గవర్నమెంట్ హైస్కూల్‌లో విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి ద్వారా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. నూతన పాఠశాలలను ప్రారంభించడమే కాకుండా, ఒకే రోజు 1600 డిజిటల్ క్లాస్ రూమ్స్‌ను ప్రారంభించారన్నారు. 10వేల గ్రంథాలయాలను ప్రారంభించడం దేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ పొగాకు సురేష్, శేరిగూడ గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ జకీరా బేగం, ఉర్దూ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘటన కేసీఆర్‌దే

- విద్యా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్



విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని, కేజీ నుంచి పీజీ వరకూ విద్యను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గంలోని కాశిరెడ్డిగూడ, లింగారెడ్డిగూడ, రాయికల్ పాఠశాలల్లో నిర్వహించిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, ప్రతి విద్యార్థికి కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలని లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. నాణ్యమైన విద్యతోపాటు సన్న బియ్యంతో కూడిన పౌష్టిక భోజనాన్ని అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

మన ఊరు మనబడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో రూపుదిద్దుకున్నాయన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని 149 పాఠశాలల్లో 22.2 కోట్లతో మౌలిక సదుపాయాలను కల్పనకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో విద్యాభివద్ధికి కషి చేస్తున్నామని, నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇప్పటికే షాద్‌నగర్ నియోజకవర్గంలో కమ్మదనం మహిళా గురుకులం, మొగిలిగిద్ద బాలికల బీసీ గురుకులం, నాగులపల్లి మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల స్కూల్, గిరిజన మహిళా డిగ్రీ కళాశాల, కొందుర్గులో ఎస్సీ బాలుర గురుకులం, చౌదర్‌గూడలో బీసీ బాలుర గురుకులం, కొత్తూరులో గిరిజన బాలుల పాఠశాల, మొగిలిగిద్ద కస్తూర్బా, కొందర్గు కస్తూర్బా, లాల్ పహాడ్ కస్తూర్బా, పాటిగడ్డ కస్తూర్బా, కొత్తూరు కస్తూర్బా పాఠశాలలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యా అభ్యున్నతికి అహర్నిశలు కషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కారని అన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని తమ ఉజ్వల భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య జడ్పిటిసి వెంకట్ రాంరెడ్డి, ఎంపీపీ ఖాజా ఇంద్రిస్, జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, ఎంపిడిఓ వినయ్ కుమార్, ఆశన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కస్తూర్భా బాలికల పాఠశాలలో విద్యాదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-షాద్ నగర్

కొందుర్గు మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఘనంగా విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ షకీనా నిస్సి పాల్గొన్నారు. విద్యార్థులకు యునిఫాం దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కష్టపడి చదువుకున్నవారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అనంతరం ఎంపీ హెచ్ డబ్ల్యులో 975/1000 మార్కులు సాధించిన అనితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్రీను, వైస్ చైర్మన్ శోభ, హనుమంతు, అధ్యాపక బృందం సునీత, మల్లేశ్వరి, అనురాధ, కల్పన, శిరీష, ఆరాధన, స్వప్న, సావిత్రి, ఉమాదేవి, శారద, రజిత, రాఘవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యతోనే భవిష్యత్తు..

మణికొండలో విద్యా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గండిపేట్

విద్యతో విద్యార్థులు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కేసీఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు తెలిపారు. అదనపు తరగతి గదులు డిజిటల్ క్లాసులు ఇంగ్లీష్ బోధన వంటి వసతులను కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు, నాయకులు శ్రీరాములు శ్రీకాంత్ కుమార్, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ నేనావత్ రాంపాల్ నాయక్

నవతెలంగాణ-ఆమనగల్



విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆమనగల్ మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ఆమనగల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మెన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య కౌన్సిలర్ చెక్కుల లక్ష్మణ్ తదితరులు హాజరై మాట్లాడారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి డిజిటల్ క్లాస్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, యునిఫాంలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్నకేశవులు, విద్యా కమిటీ చైర్మన్ ప్రభావతి, తిరుపతయ్య గౌడ్, హెచ్ఎం ప్రేమ కుమారి, ఉపాధ్యాయులు సుశీల, భార్గవి, లక్ష్మీ పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది విద్య ఉత్సవాలు







- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

విద్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక పాఠశాల,హై స్కూల్, బాలికల పాఠశాలలో జెండా అవిష్కారణ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చిన ఉచిత పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, రంగారెడ్డి జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, పంచాయతీ కార్యదర్శి శరత్‌కుమార్, వార్డు సభ్యుడు విజయ్ కుమార్, రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్, శేఖర్, నీలా, హాస్టల్ వార్డెన్ శ్రీలక్ష్మీ భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సకల సదుపాయాలతో సర్కారు విద్య







- కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్
- అంగరంగ వైభవంగా విద్యా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్

సకల సదుపాయాలతో సర్కారు విద్య అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ వేడుకలను మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు ఆట పాటలతో, నెత్తిమీద బోనాలతో పెద్ద సంఖ్యలో ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని తమ ఉజ్వల భవిష్యత్తును ఉత్తమంగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, యునిఫాం దుస్తులు అందజేశారు. అదేవిధంగా స్థానిక రైతు వేదిక భవనంలో జరిగిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 87 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంఈఓ సర్దార్ నాయక్, సీఐ జాల ఉపేందర్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చిరామ్ నాయక్, జిల్లా కార్యదర్శి బొప్పిడి గోపాల్, సర్పంచ్లు రామావత్ తులసి రామ్ నాయక్, భారతమ్మ నర్సింహ గౌడ్, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపసర్పంచ్ రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ లాయఖ్ అలి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు జోగు వీరయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను సర్కారు బడుల్లో చేర్పిద్దాం





- సిద్దాపూర్ సర్పంచ్ వడ్డే తులసమ్మ బాలయ్య, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు

బడీడు పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని సిద్దాపూర్ సర్పంచ్ వడ్డే తులసమ్మ బాలయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం సిద్దాపూర్, కొడిచెర్ల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన విద్య దినోత్సవం కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లను అందజేశారు.

సిద్దాపూర్‌లో విద్యా వాలంటీర్ నియామకం

సిద్దాపూర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన విద్యా వాలంటీర్‌ను నియమించి ప్రతినెల పదివేల రూపాయల జీతం అందించేందుకు ముందుకు వచ్చినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తరగతుల్లో మెరిట్ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రఘుపాల్, లక్ష్మీదేవి, కరుణ, సీత, అంగన్వాడీ టీచర్లు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

నవతెలంగాణ-షాద్‌నగర్



ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాసుమల్ల గూడ ప్రాథమిక పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులు గురుకులాల్లో సీట్లు సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యాదినోత్సవం సందర్భంగా పాఠశాలలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలో సీట్లు సాధించిన విద్యార్థులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సైతం ర్యాంకులు సాధిస్తూ ప్రయివేటుకు ధీటుగా విద్యానభ్యసిస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు యునిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మాధవి, ఉప సర్పంచ్ యాదయ్య,ఎస్ ఎమ్‌సి చైర్మన్ శ్రీను, ఉపాధ్యాయురాలు ఫర్జానా బేగం, రంగయ్య, ప్రవీణ్, నిర్మల, శివరాములు, మహేందర్, శ్రీను, శ్రీశైలం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిపై చిత్తశుద్ధి లేని విద్యా దినోత్సవాలు ఎందుకు..?

- **టీజేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్**



నవతెలంగాణ-దోమ

రాష్ట్ర ఏర్పాటు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న పాలకులు సమగ్ర విద్యాభివృద్ధికి కృషి చేయకపోవడం బాధాకరమైన విషయమని టీజేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిగిలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కనీస వసతుల కల్పన, నూతన భవన నిర్మాణం ఎప్పుడూ పూర్తి చేస్తారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేని పూడూరు, కుల్కచర్ల, దౌల్తాబాద్, యాలాల్, బషీరాబాద్, ఇతర మండలాల్లో జూనియర్ కళాశాలలలు, బాలికల జూనియర్ కళాశాలలు ఇంకెప్పుడు చేస్తారనీ పేర్కొన్నారు. జిల్లాలో నూతన నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయము, ప్రభుత్వ జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల, మహిళా గిరిజన, ఎస్సీ, బీసీ గురుకుల డిగ్రీ కళాశాలల ఏర్పాటు ఎప్పుడని ప్రశ్నించారు. నూతన గురుకు లాలు ఏర్పాటు చేశామని గొప్ప గా అంటున్న ప్రభుత్వం అద్దె భవనాల్లో గురుకులాల నిర్వహణ ఇంకెన్నాళ్ల శాశ్వత భవనాలు ఇం కెప్పుడు కట్టిస్తారని, అనం తగిరి ఆయుష్ సెంటర్ పనులు ఎప్పుడు ప్రారంభి స్తారని అడిగారు. పాలకులు కళ్లు తెరిచి విద్యాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలనీ లేని పక్షంలో ప్రజలు తగిన సమయంలో సరియైన బుద్ధి చెప్పటం ఖాయమని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక విద్యాబోధన

- **డిజిటల్ తరగతులను ప్రారంభించిన సర్పంచ్ విజయమ్మ, చైర్మన్ ఎల్లారెడ్డి**

నవతెలంగాణ-పెద్దేముల్

ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక బోధన పద్ధతిపై డిజిటల్ తరగతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం అభినందనీయమని సర్పంచ్ ద్యావరి విజయమ్మ పాఠశాల చైర్మన్ ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో వివిధ పాఠశాలలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య దినోత్సవం సందర్భంగా జాతీయ జనన ఆవిష్కరించి, విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత విద్యాభివృద్ధిలో గణనీయమైన విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లమ్మ, నర్సహుయ్య, ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



లైబ్రరీని ప్రారంభించిన జడ్పీటీసీ సుజాత వేణుగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-దారూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా లైబ్రరీని జడ్పీటీసీ సుజాత వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ చంద్రమౌళి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు





- **పాల్గొన్న ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

నవతెలంగాణ-చౌడాపూర్

మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...'మనఊరు మనబడి' కార్యక్రమం దేశా నికే ఆదర్శమన్నారు. అనంతరం డిజిటల్ క్లాస్‌రూమ్స్, సైన్స్ లాబ్స్‌లను ప్రారంభించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, విద్యార్థులు, తదితరులున్నారు.



ఘనంగా బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు రవీంద్ర చారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, సురేంద్ర చారి, పూజారి నర్సింలు, తలారి వెంకట్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వంట సామాగ్రి, నోట్ బుక్స్ పంపిణీ





- **బీఆర్ఎస్ మాజీ పరిగి పట్టణ అధ్యక్షుడు గౌస్ పాషా**

నవతెలంగాణ-పరిగి

విద్యార్థులు విద్యలో రాణించాలని బీఆర్ఎస్ మాజీ పరిగి పట్టణ అధ్యక్షుడు గౌస్ పాషా అన్నారు. మంగళవారం పరిగి పట్టణం ఎర్రగడ్డపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో బీఆర్ఎస్ మాజీ పరిగి పట్టణ అధ్యక్షుడు గౌస్ పాషా తన సొంత డబ్బులతో విద్యార్థులకు నోటుబుక్స్, వంట సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఎంతోమంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో విద్య బోధన కొనసాగుతుందన్నారు. గతంతో పోలిస్తే విద్య వ్యవస్థలో సమూలమైన మార్పులు వచ్చాయని, దానికనుగుణంగా విద్య కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నారన్నారు. నేడు ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేశ్వర్, పసియోద్దీన్, యూసుఫ్, ఖలీల్, హజారుద్దీన్, గౌసి దిన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్సాపూర్ పాఠశాలలో ఘనంగా విద్యాదినోత్సవం



నవతెలంగాణ-కొడంగల్

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ సందర్భంగా మంగళవారం మండలం పర్సాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించారు సర్పంచ్ సయ్యద్ అంజాద్ హాజరై విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందన్నారు. విద్యార్థులపై పెట్టే ఖర్చును భావితరం కోసం పెట్టే పెట్టుబడిగా ప్రభుత్వం భా విస్తుందని ప్రభుత్వ విద్యార్థుల సంక్షేమానికి అధికప్రాధాన్యతను ఇస్తుందన్నారు. విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు సత్ఫలితాలానిస్తు న్నాయ న్నారు. నాణ్యమైన విద్య విధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్న బి య్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు.

ఇష్టపడి చదివితే ఉన్నత స్థానం



- **విశ్రాంత ఉపాధ్యాయులు సి.బిచ్చిరెడ్డి**

నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దోమ గ్రామానికి చెందిన ఇప్పటూరి మల్లేశం యాదవ్ కుమార్తె విద్యార్థినీ గీత పదవ తరగతి ఫలితాలలో 9.జిపిఏ మార్కులు సాధించి మండల స్థాయిలో నిలిచింది. మండల స్థాయిలో నిలిచినందుకు విద్యార్థినీ గీతకు దోమ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు సి.బిచ్చిరెడ్డి రూ.10 వేల ప్రోత్సహక బహుమతిగా పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థికి గీతకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యతలు తీసుకువచ్చి ఉన్నత స్థానాల్లో స్థిరపడి తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ, ప్రధానోపాధ్యాయులు పురాందాస్, పాఠశాల చైర్మెన్ బెస్త జ్యోతిలక్ష్మణ్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న నందిగామ పాఠశాలలో ఘనంగా విద్యా దినోత్సవం



నవతెలంగాణ-కొడంగల్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ సందర్భంగా మంగళవారం మండలం చిన్న నందిగామ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ సావిత్రమ్మ సాయిలు హాజరై విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎందరో ఉన్నత స్థానంలో ఉన్నారని, బడీ ఈడు పిల్లలందరూ ప్రభుత్వ బడిలో చేరి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ, అంగన్‌డీ టీచర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్న నందిగామలో హరితహారం ప్రారంభం



నవతెలంగాణ-కొడంగల్

తెలంగాణకు హరితహారం 9వ విడత కార్యక్రమాన్ని తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా కొడంగల్ మండలం చిన్న నందిగామ గ్రామంలో సర్పంచ్ సావిత్రమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారంతోనే సమృద్ధిగా వర్షాలు కూరుస్తాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్, సర్పంచ్ సయ్యద్ అంజాద్, పంచాయతీ కార్యదర్శి అరుణ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

ఎల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-పరిగి

పరిగి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు తుంకులగడ్డలో మంగళవారం అనారోగ్యంతో బుడగజంగం ఎల్లమ్మ మృతి చెందింది. ఈ సందర్భంగా కాసాని వీరేష్ బాబు, బాధితకుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాసాని వీరేష్‌బాబు అందుబాటులో లేకపోవడంతో పరిగి నియోజకవర్గ కాసాని వీరేష్ బాబు యువసేన నాయకులు సొమ్లనాయక్, జాన్సన్, కిరణ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.

'పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి'



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లి పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన తెలంగాణ విద్యా దినోత్సవంలో ఎంపీపీ అనసుయ పాల్గొని డిజిటల్ ప్యానల్ బోర్డులు ప్రారంభించారని ఎంపీటీసీ రాములు తెలిపారు. పదవ తరగతిలో పాఠశాలలో టాపర్‌గ వచ్చిన మహేశ్వరికి ఎంపీటీసీ రాములు రూ.5 వేలను, సమ్మర్ క్యాంపులో వాలంటీర్‌గా పనిచేసిన రవళికి రూ.2 వేలు నగదు బహుమతి అందించారు. గ్రామ యువకుడు శేఖర్ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోళ్ల సురేష్,హెచ్‌ఎంలు హరిలాల్, షఫీ, పంచాయతీ సెక్రటరీ రాములు, ఉపాధ్యాయులు, ఎస్‌యంసి చైర్మన్లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్కేపల్లి పాఠశాలలో ఘనంగా విద్యా దినోత్సవం

నవతెలంగాణ-కొడంగల్

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ సందర్భంగా మంగళవారం బొంరాస్‌పేట్ మండలం ఎన్కేపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ వడ్ల నాగమణి నరసింహచారి, ఉపసర్పంచ్ తలారి నవితవెంకట్ ముదిరాజ్‌లు హాజరై విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎందరో ఉన్నత స్థానంలో ఉన్నారని, బడీఈడు పిల్లలు అందరూ ప్రభుత్వ బడిలో చేరి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్, మసనూరు శేఖర్, వీఆర్ఏలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ విద్యాదినోత్సవం

- ముఖ్యఅతిథిగా ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా

నవతెలంగాణ-యాలాల

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని బాలుర జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాలాల ఎంపీపీ తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా పాల్గొన్నారు. 'మన ఊరు-మనబడి' కార్యక్రమం కింద ప్రభుత్వం మంజూరు చేసిన డిజిటల్ టీవీ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధితో పాటు, విద్యారంగంలోనూ అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్నీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రావీణ్యం పొందిన విద్యార్థులను, ఎన్‌సిసి విద్యార్థులను, సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ సిద్రాల సులోచన శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ బడులు





నవతెలంగాణ-దోమ

'మన ఊరు-మన బడి' స్కీంతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ తరహాలో అయ్యాయని దోమ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం' తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 'విద్యా దినోత్సవ' కార్యక్రమంలో భాగంగా జరిగిన జెండా అవిష్కరణ ఆనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసి తరగతి గదుల్లో కూర్చోవడానికి నూతన ఫర్నిచర్‌ను పరిశీలించారు. కార్పొరేట్ స్కూల్స్ నారాయణ, శ్రీ చైతన్య పాఠశాలలకు దీటుగా సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం విద్యార్థులతో గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బంగ్లా అనిత, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయులు పురాందస్, నర్సింలు స్వాతి, గ్రంథాలయ డైరక్టర్ యాదయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ రెండో విడత సాధారణ తనిఖీ



నవతెలంగాణ-కోట్‌పల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రెండో విడత సాధారణ తనిఖీ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రెండో విడతలో జరిగిన ఉపాధి హామీ పనులను గ్రామాల్లో సోషల్ ఆడిట్ అధికారులు తనిఖీలు నిర్వహించి గ్రామ సభలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా మంగళవారం ఉపాధి హామీ అధికారులు ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన మండల సమావేశంలో వివిధ గ్రామాలకు సంబంధించిన ఉపాధి పనులు ఏ విధంగా జరిగాయని వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ స్టీవెన్ నిల్, ఓంబుడ్ మ్యాన్ రాములు, ఏపీడి, డిఆర్పి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీఓ ఎలిశా, టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణా చేస్తున్న 11 ట్రాక్టర్లు సీజ్



- తహసీల్దార్ ఎదుట బైండోవర్, కేసు నమోదు

నవతెలంగాణ-యాలాల

ప్రభుత్వ అనుమతుల పేరిట సమయ పాలన పాటించని 11 ఇసుక ట్రాక్టర్లను మంగళవా రం సీజ్ చేసినట్టు యాలాల ఎస్సై అరవింద్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు.. కోకట్ కా గ్నానది నుంచి ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉద యం ప్రభుత్వ అనుమతులు పొందిన ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేయాల్సి ఉంది. కానీ ఒక గంట ముందు సమయం నుంచే 11 ట్రాక్టర్లు కో కట్ నది నుంచి ఇసుక రవాణా చేస్తుండగా యాలాల పోలీసులు పట్టుకున్నారు. జరిగిందన్నారు. కేసు నమోదు చేసి యాలాల తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారని ఎస్ఐ తెలిపారు.

కులవృత్తుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి లక్ష రుణం ఇవ్వాలి



నవతెలంగాణ-మర్పల్లి

కుల వృత్తుల కింద ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల రుణం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ జాయింట్ కన్వీనర్ ఎం ఈశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని ఉద్యమిస్తే తప్ప తమకు ప్రభుత్వ పథకాలు దక్కడం లేదన్నారు. బీసీల జనాభాకు అనుగుణంగా రాజకీయ అవకాశాలు లభించడం లేదని ఆరోపించారు. బీసీలందరూ ఐక్యతతో ఉద్యమాలు చేసి తమ హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మర్పల్లి మండల్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, విద్యార్థి నాయకుడు మారుతి, ఎండీ ఇలియాజ్ తదితరులున్నారు.

పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపాలి



నవతెలంగాణ-మర్పల్లి

గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని సర్పంచ్ జయ దయాకర్, ప్రధానో పాధ్యాయుడు అరవింద్‌లు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య దినోత్సవాన్ని సర్పంచ్ అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మదనచారి, ప్రత్యేక అధికారి అమరేశ్వరి,ప్రేమ్ కుమార్, శ్రీనివాస్,పుష్ప కుమారి,రాజేందర్, ఫాతిమా,తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలం గుంతబాస్‌పల్లి గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ, నిర్వహించి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనం తరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దోస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జగదీష్ సర్పంచ్, అనిల్ హెడ్మాస్టర్, బాలకృష్ణ ఉపాధ్యా యుడు, ఎం.రమేష్ పంచాయతీ కార్యదర్శి, గ్రా మ వార్డు మెంబర్లు గ్రామస్తులున్నారు.

నవతెలంగాణ-తాండూర్ రూరల్



దశాబ్ధ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవాన్ని పురస్కరిం చుకొని తాండూరు మండలం కోటబాస్‌పల్లి గ్రామంలో పాఠశాల ఆవరణలో జాతీయ పథకాన్ని సర్పంచ్ నాగర్జున. వాయిస్ ఎంపీపీ స్వరూప వెంకట్‌రామిరెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థులకు ఏక రూప దుస్తులు పుస్తకాలు పంపిణీ చేశారు.

నవతెలంగాణ-తాండూర్ రూరల్

గ్రంథాలయాలకు మహర్దశ

- రాష్ట్ర విద్యాశాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి
- జిల్లాలో ఒకేరోజు 25 పౌర పఠన మందిరాలు ప్రారంభం
- లలితానగర్ లో కార్యక్రమాన్ని ప్రారంబించిన మంత్రి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రంథాలయాలకు తెలంగాణ ప్రభుత్వంలో మహర్దశ పట్టిందని రాష్ట్ర విద్యాశాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన 25 పౌర పఠన మందిరాలను, దశాబ్ది ఉత్సవాల విద్యాదినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఒకేరోజు ప్రారంభించారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని లలితానగర్‌లో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, రాష్ట గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌లతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిఆర్‌ఆర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల సేవలను విస్తృత పరచాలనే లక్ష్యంతో పౌర పఠన మందిరాల (పబ్లిక్ రీడింగ్ రూమ్స్) ఏర్పాటుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. పైలెట్ ప్యాజెక్టు కింద మొదటి దశల జిల్లాలో 30 కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంబించామని అన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతమైందని, ప్రజలకు గ్రంథాలయ సేవలు మరింత చెరువ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యప్తంగా దశలవారిగా చేపట్టి విధంగా ఆదేశాలు జారీ చేసినట్టు మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ గ్రంథాలయాలను విస్తరించే విధంగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్న వేళ గ్రంథాలయాలను అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దినట్లు



చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, అడీషనల్ కలెక్టర్ ప్రతిక్ జైన్ , పౌర గ్రంథాలయాల డైరెక్టర్ శ్రీనివాసచారి, ఉప సంచాలకులు శ్రీహరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, మీర్‌పేట్ మేయర్ దుర్గ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మాధవి, కార్పొరేటర్లు సిద్దాల పద్మ, అర్కాల భూపాల్ రెడ్డి, సిద్దాల లావణ్య, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కామేష్ రెడ్డి, గ్రంథపాలకులు సత్యనారాయణ, జైహింద్ తదితరులు పాల్గొన్నారు.



నార్సింగిలో విద్యా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపాలిటీలో దశాబ్ది ఉత్సవాలను ముగించుకొని విద్యా దినోత్సవాన్ని వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నార్సింగిలోని మైనార్టీ ప్రభుత్వ పాఠశాలలో వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కోఆప్షన్ సభ్యులు, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో ఘనంగా విద్యా దినోత్సవం

సర్పంచ్ చిర్రా సాయిలు

నవతెలంగాణ-కొత్తూరు



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ గ్రామంలో విద్యా దినోత్సవాన్ని సర్పంచ్ చిర్రా సాయిలు ఆధ్వర్యంలో జరిగాయి. ముందుగా జాతీయ జెండా ఎగరవేసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కిషోర్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు





- ఎంపీపీ వై రవీందర్ యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం కేశంపేట మండలంలో విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీతోపాటు జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. నాణ్యమైన విద్యతోపాటు సన్నబియ్యంతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. సకల సదుపాయాలతో సర్కారు బడులు నేడు ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాడ్యాల అనురాధ పర్వత్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు తలసాని వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, పార్వతమ్మ వెంకటయ్య, మంజుల మల్లేష్, ఎంపీటీసీలు మల్లేష్ యాదవ్, ఇన్‌చార్జి ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంఈఓ మనోహర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



విద్యా శాఖ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బంట్వారం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా శాఖ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంఈఓ చంద్రప్పా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, తల్లి దండ్రులు, పాఠశాలలు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకు రావాలని అన్నారు. ముందుగా పాఠశాల నుండి బస్టాండ్ వద్ద ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆదర్శ పాటశాల ప్రిన్సిపాల్ సరళ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

సర్పంచ్ నక్కల విజయలక్ష్మి

నవతెలంగాణ-కోట్‌పల్లి

ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందని కోట్‌పల్లి సర్పంచ్ నక్కల విజయలక్ష్మి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కోట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాసులను ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థులకు ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పల్లె గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూర్ రూరల్



పల్లెల్లో గ్రంథాలయాన్ని విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు మండలం కరణకోట పాఠశాల ఆవరణలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలంటే గ్రంధాలయాల్లో ఉన్న పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులు యువతి యువకులు స్వదినియోగం చేసుకోవాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతమైన స్థానాల్లో నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్. గ్రామ సర్పంచ్ వీణా హేమంత్. ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ రిజిస్ట్రేషన్



నవతెలంగాణ-తాండూర్ రూరల్

కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్ ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ రిజిస్ట్రేషన్ కొనసాగుతోందని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ అశోక్ తెలిపారు. మంగళవారం తాండూర్ మండలంలోని వీరిశెట్టిపల్లి, గొనురు గ్రామాల్లో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ తాండూర్ మండల అధ్యక్షులు నాగప్ప, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జగదీష్, తాండూర్ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, జన్నప్ప, సురేష్, ప్రకాష్, తదితరులు.పాల్గొన్నారు.

బడుల్లో ఘనంగా విద్యా దినోత్సవం



నవతెలంగాణ-యాచారం

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి, కొత్తపల్లి, గున్ గల్, నంది వనపర్తి, చింతుల్ల, చింతపట్ల, మాల్, యాచారం ప్రభుత్వ బడుల్లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామాల సెంటర్లలో ర్యాలీలు నిర్వహించారు. బడుల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. సర్పంచులు విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలను అందజేశారు. కొంతమంది స్వచ్ఛంద కార్యకర్తలు సొంతంగా నోట్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కంబాలపల్లి ఉదయశ్రీ, ఎండి హబీబుద్దిన్, చిగురంత శ్రీనివాసరెడ్డి, లిక్కి సరిత, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.







సర్కారు బడుల్లో మెరుగైన విద్య

- వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

సర్కారు బడుల్లో మెరుగైన విద్య అందుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. వికారాబాద్ పట్టణ పరిధిలోని శివారెడ్డి పేట్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవంలి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. శివారెడ్డిపేట్ పాఠశాలలో రూ.1.30 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులు, డిజిటల్ తరగతి గదులు, మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులకు యూనిఫామ్స్, టెస్ట్ బుక్కులతో పాటు ఈ సంవత్సరం నుండి నోట్ బుక్కులు కూడా పంపిణీ చేస్తోందన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వారికీ రాగి జావను అందిస్తోందన్నారు. అనంతరం శివారెడ్డిపేట్‌లో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జి.రేణుకాదేవి, ఆర్డీవో కె. విజయకుమారి, ఎంపీపీ కే.చంద్రకళ, ఎంఈఓ మాన్‌సింగ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





భూ మాఫియా నుంచి గ్రామకంఠం భూమి రక్షించండి



- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఆర్కపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో గ్రామ కంఠానికి సంబంధించిన సర్వేనెంబర్ 95, 239, 240, 288, 413, 414 భూములను రక్షించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రజలు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కోరారు. మంగళవారం కడ్తాల మండల కేంద్రంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో తమ ఆవేదన వ్యక్తం చేస్తూ.. గ్రామ కంఠంలోని సర్వేనెంబర్ 95లో 40, 50 సంవత్సరాలుగా ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నామని తెలిపారు. కొంతమంది భూ మాఫియా.. భూ కబ్జాదారులు ఆరు ఎకరాలు 4 గుంటల భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. అక్రమ పట్టా చేసుకోమడమే కాకుండా నిలదీసిన బాధిత పేద ప్రజలను దౌర్జన్యంగా కొట్టారని విన్నవించారు. స్థానిక రెవెన్యూ అధికారుల అండదండలతోనే అక్రమ పట్టా చేసుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామ కంఠం భూమిని అక్రమ పట్టా చేసుకున్న వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకొని, గ్రామ కంఠం భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల జంగయ్యతో పాటు మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్, కల్లు రాజవర్ధన్‌రెడ్డి, దండు శ్రీనివాస్‌గౌడ్, దేవుడు శీను, ఏర్పుల బిక్కయ్య, మల్లేష్, శ్రీను, గిరి, దాదాపు వంద మంది బాధితులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా వీరేశం ఎంపిక

- సన్మానించిన జిల్లా కలెక్టర్
- శుభాకాంక్షలు తెలిపిన రాస్నం సర్పంచ్ కే.సురేఖ

నవతెలంగాణ-యాలాల

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా మండలంలోని రాస్నం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గాజుల వీరేశంను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాస్నం సర్పంచ్ కావలి సురేఖమధు హెచ్ఎం గాజుల వీరేశంకు శుభాకాంక్షలు తెలిపారు.



మర్పల్లి మండలంలో ఘనంగా విద్యా దినోత్సవం

దశాబ్ది వేడుకల సందర్భంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిజిటల్ తరగతుల ఆవిష్కరణ, గ్రంథాలయ ఆవిష్కరణ, ఏకరూప దుస్తు ల పంపిణీ, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధిపై నాటిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్పల్లి











అన్ని కులాలకు బీసీబంధు ప్రకటించాలి

- బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేరి రామచందర్‌యాదవ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

వెనుకబడిన తరగతుల అన్ని కులాలకు బీసీ బంధు ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బీసీ జాతీయ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, గొర్రెల, మేకల పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్‌లు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీబంధు ద్వారా వెనుకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్న సందర్భంగా కొన్ని కులాల వారికే కేటాయించడం జరిగిందన్నారు. బీసీ కులాలైన గొల్ల, కురుమ, ముదిరాజ్, గౌడ్, ఇతర వెనుకబడిన తరగతుల కులాల వారికి వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గట్టు రమేష్ యాదవ్, పిండి నరేష్ యాదవ్, కాల్వ రమేష్ యాదవ్, ముదిగిరి కొమరయ్య కొండబాబు యాదవ్, యాదగిరి తిరుపతి యాదవ్, పోచ్ కుమార్, అల్లముల సదానంద్ యాదవ్, గడ్డం సతీష్ యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, సంజన వేణి మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సురక్షియన్ యాదవ్, రాజన్న యాదవ్, కుమార్ యాదవ్ , రమేష్ యాదవ్, బీసీ సంఘం నాయకులు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-మొయినాబాద్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మొయినాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో గ్రామస్తులకు అవగాహనా సదస్స నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని హెత్‌బార్‌పల్లి గ్రామాల సర్పంచ్ గుండాల నవనీతరాజు, నక్కలపల్లి గ్రామ సర్పంచ్ బసవపురం స్వప్న అంజయ్యగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలన్నారు. ప్రయివేట్ పాఠశాలలను విస్మరించాలని నినాదాలతో గ్రామంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

'గోరక్షణ చట్టాన్ని అమలు చేయాలి'



నవతెలంగాణ-షాబాద్

గోరక్షణ చట్టాన్ని అమలు చేయాలని భజరంగ్ దళ్ జిల్లా విభాగ్ కో కన్వీనర్ గూడెం రమేష్ మంగళవారం ఇన్‌స్పెక్టర్ గురువయ్యగౌడ్‌కు వినతిప్రతం అందజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోవును కాపాడుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 1977 చట్టాన్ని తీసుకువచ్చి, రాజ్యాంగంలోని 48, 51 నిబంధనలు గోరక్షణకు ఏర్పాటు చేసినట్టు ఆరోపించారు. ప్రభుత్వ శాఖల నిర్లక్ష్యంతో వేలాది గోవులు కబేళాలకు తరలిస్తున్నారని అన్నారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీ చేయాలని పోలీస్ శాఖను విజ్ఞప్తి చేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ సంయోజక లికిత్యాదవ్, నాయకులు సురేష్, లింగం తదితరులున్నారు.



నందివనపర్తి అంగన్‌వాడీ కేంద్రానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సాయం

- రూ.లక్ష పైగా వ్యయం తో సామాగ్రి అందజేత

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని నందివనపర్తిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో సీఎస్ఆర్ యాక్టివిటీ కింద రూ. లక్షా 10వేల వ్యయంతో సెంటర్‌కు పెయింటింగ్, టీవీ, ట్యాబ్, వాటర్ డిస్పెన్సర్, చిన్నారులు అడుకోవడానికి ఆట వస్తువులను అంగన్‌వాడీ సెంటర్ నిర్వాహకులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సునీత, క్యాషియర్ సతీష్, క్లర్క్ లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ అండాలు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నవతెలంగాణ-మియాపూర్

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుంటున్నాయని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ , న్యూ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన 'విద్యా దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతి, మంచి భోజనం పెట్టాలని, భావితరాలు ఆరోగ్యంగా, ఉన్నతంగా ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధాయురాలు వసుందరదేవి, బాల్‌రెడ్డి, స్థానిక నాయకులు బి.ఎస్.ఎన్ కిరణ్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, ఖాలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాస్‌రావు, మహమ్మద్ ఖాజా, సంతోష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులను నిర్మూలించాలి

- బాలల భవిష్యత్‌కు బంగారు బాట వేయాలి : సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి
- నేదునూరులో ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షర అభ్యాస కార్యక్రమం



నవతెలంగాణ-కందుకూరు



బాల కార్మికులను నిర్మూలించి, వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నేదునూరులో విద్యా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా విష్కరించారు. అనంతరం రీడింగ్ కార్నర్, వైస్ ఎంపీపీ గంగుల శమంత , ఉపసర్పంచ్ బుడ్డిరపు శ్రీనివాసుతో కలసి ప్రారంభించారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నేదునూరు ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు గాయత్రి, మేరి జోష్న, అంగన్‌వాడీ టీచర్లు యశోద, సుమతి, భారతమ్మ, గ్రామ పెద్దలు ప్రభాకర్‌రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

చంద్రయ్య అంతక్రియలో పాల్గొన్న నేతలు



నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన గజ్జె చంద్రయ్యగౌడ్ గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి అభివద్ధి సాధన కమిటీ చైర్మన్ యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, చింతపల్లి వెస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, ఎంపీటీసీల ఫోరం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడుగుల ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండుగౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు, మాడ్గుల సర్పంచ్ అంబల జంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పర్వతాలు గౌడ్ , ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్ గౌడ్,కల్వకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు అనిల్ గౌడ్ కలిసి మృతదేహంపై పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం అంతిమయాత్రలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతి గౌడ్, యాచారం శ్రీరాములు గౌడ్,యాచారం జంగయ్య గౌడ్, తిరుమలయ్య,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు అజీజ్‌నగర్‌కు విద్యాశాఖ మంత్రి రాక

- మండల విద్యా అధికారి ఎం. వెంకటయ్య

నవతెలంగాణ-మొయినాబాద్



మన ఊరు- మన బడి కార్యాక్రమంలో భాగంగా మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్‌లో ఎంపిక చేసిన మోడల్ స్కూల్‌ను ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నట్టు మండల విద్యా అధికారి ఎం. వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ కాలె శ్రీకాంత్,ఎంపీపీ గునుగుర్తి నక్షత్రం జయవంత్, వైస్ ఎంపీపీ మమతకృష్ణయాదవ్, ఆయా గ్రామాల చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అదికారులు, మండల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు సమానత్వం పాటించాలి

- ప్రధానోపాధ్యాయులు నాగయ్య



నవతెలంగాణ,-శేరిలింగంపల్లి

విద్యార్థులల్లో అందరం సమానం అనే భావన ఉండాలని గచ్చిబౌలి ఎస్‌వీకె మేనేజర్ విజయ్ అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినో త్సవం సందర్భంగా కొత్తగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగయ్య ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాములు గౌడ్, గచ్చిబౌలి ఎస్‌వీకె మేనేజర్ విజయ్ హజరయ్యారు. అనంతరం విజయ్ మాట్లా డుతూ విద్యార్థులల్లో అందరం సమానం అనే భావన ఉండాలన్నారు. అనేక కార్యక్రమాలు ప్రతీ ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో బస్తీ ట్యూషన్లు కూడా ప్రారంభిస్తామని చెప్పారు. పేద విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగించుకోవాలని కోరారు. రాములు గౌడ్ మాట్లా డుతూ విద్యార్థులు చదువుపైనే దృష్టి చారించాలని కోరా రు. ఈ కార్యక్రమాల్లో సావిత్రి, మేఘన, నికిత, షర్మిల తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు రమేష్ రాజ్, పద్మ, పద్మనాభాచారీ, కావలి రమేశ్, ఎస్.ఎం.సి.చైర్మన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలి

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

నోట్ బుక్స్, యూనిఫామ్‌లు అందజేత

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు . తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, మంత్రి తారక రామారావుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శేరిలింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన విద్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పదోవ సంవత్సరంలో రాష్ట్రం అడుగు పెడుతున్న తరుణంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తాగునీటికి, కరెంటు తదితర వ్యవస్థల్లో ఏలాంటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కరించినట్టు తెలిపారు. విద్యార్థులు ఇష్టంగా చదువుకుని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శంకర్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, ఉపాధ్యాయులు బలరామ్, బల్వంత్ రెడ్డి, గోపాల్, రమేష్, వెంకటేశ్వర్లు, భాస్కర్ యాదవ్, రాజయ్య, సుధీర్ బాబు, శివ కుమార్, అనంతయ్య, కేశవ రెడ్డి, షమీమ్ రుక్సానా, ఉదయ కుమారి, పాఠశాల విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ప్రయివేటీకరణను ఆపేయాలి

నవతెలంగాణ-కంటోన్మెంట్

నగరంలో విలాసవంతమైన ప్రాంతాల్లో ఉన్న శ్మశాన వాటికలను అభివృద్ధి చేసి మహాప్రస్థానం పేరుతో ప్రయివేటు ఏజెన్సీలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్రలను చేస్తోందని నిరసిస్తూ మాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ చెన్నయ్య మాట్లాడుతూ బేగంపేట శ్మశాన వాటికలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ అక్కడ ఉన్న బ్యాగరులను ఖాళీ చేయాలని ఆదేశించగా వారు ఆందోళనలకు గురై ఆత్మహత్యయత్నానికి ఒడి కట్టారనీ, వారికి అండగా ఉండటానికి మాల ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద వందలాది మందితో ధర్న నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా చెన్నయ్యతోపాటు మాల ప్రజాసంఘాల వర్కింగ్ చైర్మన్లు బురుగుల వెంకటేశ్వర్లు, పి.భాను ప్రకాష్, కోతి ఇందిరా, అంజలి కుమారి, మన్నె శ్రీధర్,రావు, బ్యాగరి సంఘం రాష్ట్ర నాయకులు దాసరి సత్యనారాయణ, పేరోజి మహేశ్వర్, మన్నె శ్రీరంగ, ఆవుల శుధీర్ మాట్లాడుతూ శ్మశానాల ప్రయివేటీకరణను ఆపాలనీ, మాల బెగరుల కులవృత్తిని కాపాడాలనీ, చుక్కపల్లి సురేష్‌కు కట్టబెట్టే శ్మశాన వాటికలను ప్రభుత్వం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో కాటి కాపరులకు కనీసం మాస్కులు కూడా ఇవ్వకపోయినా శ్మశానాల్లో మాల బ్యాగరులు ప్రాణాలకు తెగించి దానాలు చేశారనీ, అలాంటి వారిని ఉన్న ఫలంగా ప్రభుత్వం ఖాళీ చేయిస్తుందని తెలిపారు. కేటీఆర్ గతంలో ఇచ్చిన హామీని విస్మరించడం సరికాదన్నారు. భవిష్యత్తులో బేగరులకు అన్యాయం చేయాలని ప్రయత్నిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ధర్నా అనంతరం ప్రతినిధుల బృందం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వగా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని వారు హామీనిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పద్మాకర్, నాగరాజు, ఏనుబోతుల అనిల్, బైండ్ల శ్రీనివాస్, రామాంజనేయులు, పెగడ రమేష్, జనార్ధన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

'యోగాతో సంపూర్ణ ఆరోగ్యం'పై వ్యాస రచన పోటీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేసన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలేజీ విద్యార్థులకు మంగళవారం 'సంపూర్ణ ఆరోగ్యానికి యోగా' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

గ్రామీణ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు





ఎంపీపీ కొప్పు సుకన్య భాష

జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య

కొత్తపల్లిలో నూతన గ్రంథాలయం ప్రారంభం

నవతెలంగాణ-యాచారం

గ్రామీణ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా నిలుస్తాయని ఎంపీపీ కొప్పు సుకన్య భాష, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యలు అన్నారు. మంగళవారం యాచారం మండలం పరిధిలోని కొత్తపల్లిలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో నూతన గ్రంథాలయాన్ని సర్పంచ్ ఎండి హబీబుద్దిన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు ఈ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. యువత ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. అనంతరం సర్పంచి మాట్లాడుతూ కొత్తపెల్లి గ్రామంలో నూతన గ్రంథాలయం ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి కృషి, ప్రోత్సహం ఎంతో ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారికి సర్పంచ్ కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావలి జగన్, ఎంపీటీసీ సుమతమ్మ, వార్డు సభ్యులు శ్రీనివాస్, రమేష్, సత్తయ్య, కో ఆప్షన్ సభ్యుడు చిక్కుడు గుండాలు, తదితరులు పాల్గొన్నారు.

రూపురేఖలు మారిన ప్రభుత్వ పాఠశాలలు





జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడిన తరువాత ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఈమని శ్రీలక్ష్మి ,కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. తెలంగాణా దశబ్ది ఉత్సవాలల్లో భాగంగా మంగళవారం టీఎస్‌డబ్యూ_ఆర్ఎస్ జూనియర్ కళాశాల, పాఠశాలలో విద్యా దినోత్సవం కార్యాక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యాక్రమంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి చేస్తున్నట్టు చెపాఓపరు. విద్యాభివృద్ధికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషి చేకస్తున్నట్టు తెలిపారు. గురుకుల విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్,బెడ్లు, బెడ్ షీట్లు, ప్లేట్లు, ట్రంకు పెట్టలు అందజేస్తుందన్నారు. పదోవ తరగతితో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహాకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమాలలో ఎంపీపీ మంద జ్యోతిపాండు, వైస్ ఎంపీపీ శమంతాప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం ప్రెసిడెంట్ సురసాని రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ శమంత కమణి, వార్డు సభ్యులు కార్తీక్, పూజితప్రశాంత్ చారి, దేశం మోహన్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి ప్రశాంత్ చారి,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



నవతెలంగాణ-మొయినాబాద్

యోగా నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని వసంత యోగ అకాడమీ, సంకృతి ఫౌండషన్, ఎంజీఎన్సీఆర్ఈ యోగ గురువులు వసంత లక్ష్మి అన్నారు. మంగళవారం మొయినాబాద్ మండలం లోని కేజీ రెడ్డి ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువులు వసంత లక్ష్మి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. పొల్యూషన్, రసాయనాలతో కూడిన జీవన విధానంలో యోగా ఒక చక్కని విశ్రాంతినిస్తుందనీ, మందులతోనే కాక యోగాతో కూడా రోగాలను నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. విజయలతా, అరిస్టాటిల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, డీఎస్ఏహెచ్ ఉదయశ్రీ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎం రత్నాచారి, సీఈఈడీహెచ్ సంధ్య, తదితరులు పాల్గొన్నారు

